
# సెంటు కబ్జా చేసినా ఖబడ్దార్..

- భూకబ్జాలు, మోసాలు, బెదిరింపులకు పాల్పడితే జైలే దిక్కు
- భూసమస్య పరిష్కారమయ్యే వరకూ ప్రభుత్వమే అండ
- సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం
- రీ సర్వేలోని తప్పులనూ సరిచేస్తాం
- ప్రతిఒక్కరికీ న్యాయమే.. ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఆశలు నెరవేర్చేందుకు అహరహం కష్టపడుతున్నాం
- గత ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసింది
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రమాదంలోకి నెట్టారు
- రెవెన్యూ సదస్సుల్లో 95, 263 పిటీషన్లు వచ్చాయి
- దాదాపు 3 లక్షలమంది సదస్సులకు హాజరయ్యారు
- పాస్‌పుస్తకంపై క్యూఆర్ కోడ్, జియో ట్యాగింగ్
- ఎప్పటికప్పుడు రికార్డులు పరిశీలించుకునే ఛాన్స్ కల్పిస్తాం
- ఈడుపుగల్లు రెవెన్యూ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు



కృష్ణాజిల్లా (ఈడుపుగల్లు) (చైతన్య రథం): కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలోని ఈడుపుగల్లు గ్రామంలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ప్రజలనుంచి రెవెన్యూ సమస్యలకు సంబంధించి పిటీషన్లను స్వయంగా స్వీకరించారు. అనంతరం చంద్రబాబు మాట్లాడారు.

57శాతం ఓట్లతో గొప్ప మెజారిటీతో గెలిపించి ఎన్డీఏ ప్రభుత్వంపై మీరు పెట్టుకున్న ఆశలను నెరవేర్చేందుకు ఆర్నెళ్లుగా కష్టపడుతున్నామని.. ఇంకా కష్టపడతామని, ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించాలనేది మా ఆలోచనని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'గత ప్రభుత్వం భూకబ్జాలతో మొదలుపెట్టి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసింది. విధ్వంసం సృష్టించారు. మన జీవితాలను అంధకారంలోకి నెట్టారు. గతంలో ఎప్పుడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. ఇది ప్రజా ప్రభుత్వం. ప్రజల ఆశల మేరకు పనిచేసే ప్రభుత్వమని స్పష్టమైన హామీ ఇస్తున్నా. ఒకవైపు అవినీతి.. మరోవైపు వ్యవస్థల విధ్వంసం.. అధికార యంత్రాంగాన్ని నిర్వీర్యం చేయడం.. ఇలా అనేక సమస్యలను సృష్టించారు. ఇప్పటివరకు లక్షా 57 వేల 481 అర్జీలు నా దగ్గరకు వచ్చాయి. రికార్డ్ ఆఫ్ రైట్స్ కోసం 78,854 దరఖాస్తులు వచ్చాయి. ఇంటి జాగా కోసం 9,830 వినతులు, ల్యాండ్ గ్రాబింగ్‌కు సంబంధించి 9,528 ఫిర్యాదులు వచ్చాయి. ఇవికాకుండా గవర్నమెంట్ భూమి కోసం 8,366 దరఖాస్తులు వచ్చాయి. ఆక్రమణలకు సంబంధించి 8,227 వచ్చాయి. అధికార యంత్రాంగంపైన ఫిర్యాదులు 8వేలు వచ్చాయి. 22ఏ ద్వారా అక్రమాలకు పాల్పడ్డారు. పట్టా భూములను కబ్జాచేశారు. ఒకటి రెండు కాదు కొన్ని వందల కేసులు జరిగాయి. ఇవన్నీ చూసిన తర్వాత నేను ఒక్కటే నిర్ణయించుకున్నాను. మీ భూమిని మీకు ఇప్పించే బాధ్యత తీసుకొని పట్టుదలతో ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.









### భూమి అనేది భవిష్యత్తుకు సంబంధించిన అంశం

భూమి అనేది ప్రజల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని.. ఒక గజమైనా, సెంటైనా, ఎకరా అయినా ప్రాణంతో సమానమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. సర్వస్వంగా భావించే భూమిని గత ప్రభుత్వంలో అడ్డగోలుగా లాక్కున్నారని అన్నారు. భూమికీ, మనకున్న బంధాన్ని తెంచేయాలని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చారు. ఈ యాక్ట్‌తో ఆనాటి ముఖ్యమంత్రి గుమస్తాలను పెట్టుకొని మీ భూమిపై పెత్తనం చేసే పరిస్థితికి వచ్చారన్నారు. వారసత్వంగా వచ్చిన లేదా కష్టపడి భూమిని కొనుక్కొంటే దానిపైన ఆయన బొమ్మ వేసుకున్నారు. రాజముద్ర ఉండాల్సినచోట ఆయన సొంత బొమ్మ వేసుకున్నారు. మనదగ్గర బ్రిటీష్ కాలం నుంచి చాలా పటిష్టంగా రికార్డులు ఉన్నాయి. నిజాం పాలనతోపాటు కొందరు హైదరాబాద్ నుంచి పాకిస్తాన్ వెళ్లిపోవడం వంటి కారణాల వల్ల తెలంగాణలో రికార్డులకు సంబంధించి కొన్ని సమస్యలు ఉంటాయి. కానీ.. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బ్రిటీష్‌వారు చాలా పకడ్బందీ రికార్డులను నిర్వహించారు. జమాబందీలో మనం డబ్బులుకట్టి మన భూమి మన పేరుతో ఉందో లేదో ఏటా చూసుకునేవాళ్లం. అలాంటి మంచి వ్యవస్థ ఉన్న స్థితినుంచి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో మన భూమి మనకు లేకుండా చేసే స్థితికి తీసుకొచ్చారు. అందుకే చెప్పిన మాట ప్రకారం మొదటి క్యాబినెట్ సమావేశంలోనే చర్చించి ఆ చట్టాన్ని రద్దు చేశామని ముఖ్యమంత్రి వివరించారు.

### రాళ్లపై ఉన్న ఫొటో తీయడానికి రూ.12 కోట్లు

భూముల సర్వే పేరుతో విధ్వంసం సృష్టించి రాళ్లపై ఫొటోలు వేసుకున్నారని.. ఆ బొమ్మలు తీయడానికి రూ.12 కోట్లు అయిందని ముఖ్యమంత్రి వివరించారు. మొన్నటివరకు మీరు భయంభయంగా బతికారని.. భూమిని కబ్జా చేసినా, 22ఏలో పెట్టినా, భూమి మీది కాదని చెప్పినా మాట్లాడాలంటే భయపడే పరిస్థితికి వచ్చారు. కానీ.. ఇప్పుడు మీరు స్వేచ్ఛగా ఇక్కడికి వచ్చి, నేరుగా అడిగే అధికారం ఎన్డీఏ ప్రభుత్వం మీకు ఇచ్చింది. దాదాపు అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పెడుతున్నాం. ఈ సదస్సుల ద్వారా 95,263 పిటిషన్లు వచ్చాయి. డిసెంబర్ 6న ప్రారంభించి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు పెడుతున్నాం. దాదాపు 3 లక్షల మంది ఈ సదస్సులకు హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించి మీ భూమి మీకు ఇచ్చే బాధ్యత మాది. ఇందులో ఎలాంటి అనుమానం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### అత్యంత పారదర్శకంగా సమస్యల పరిష్కారం

ల్యాండ్ గ్రాబింగ్ ప్రొహిబిషన్ యాక్ట్ -2024 చట్టం తీసుకొచ్చామని.. ఎవరైనా వేరేవాళ్ల భూమిని కబ్జాచేస్తే అలాంటి వారిపై చాలా కఠిన చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఎవరైనా మోసం చేసి భూమిని లాక్కున్నా, బలవంతంగా బెదిరించి లాక్కున్నా కొత్తచట్టం వర్తిస్తుందని, జైల్లో పెట్టే అధికారం ఇచ్చామన్నారు. ఎవరైనా ఒకసారి తప్పుచేస్తే పీడీ యాక్టు కింద జైలుకు పంపించే హక్కును చట్టం కింద తీసుకొచ్చాం. మరోవైపు ఎక్కడ భూకబ్జా జరిగినా.. భూకబ్జాకు పాల్పడినా వారిని జైల్లో పెట్టడమే కాకుండా భూమి విలువ మేరకు జరిమానా వేస్తున్నాం. ఎవరైనా ఒక సెంటు భూమి కబ్జా చేసినా ఖబడ్దార్.. తాటతీస్తాం. ఎవరినీ వదిలిపెట్టం. ఎవరైనా వేరేవారి భూమిపై కన్నేస్తే జైలు కనిపించాలి.. దాదాపు 16,816 గ్రామాలకుగాను 6,698 గ్రామాల్లో రీసర్వే చేశారు. అయితే ఈ రీసర్వేకి సంబంధించి తప్పుడు సర్వే జరిగిందంటూ దాదాపు 2,79,148 మంది ఫిర్యాదులు చేశారు. ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తాం. 33 రోజులపాటు రెవెన్యూ సదస్సులు జరుగుతాయి. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత మనం తీసుకోవాలి. నా దగ్గరికి ఒక్క పిటిషన్ కూడా రాని రోజున సమర్థవంతంగా పని చేసినట్టు లెక్క అని అన్నారు. ఒకవేళ నా దగ్గరికి ఒక పిటిషన్ వచ్చినా.. అది పరిష్కారం చేయలేని సమస్య అయి ఉండాలన్నారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రతి గ్రామంలో రెవెన్యూ మ్యాపు, ప్రభుత్వ, ప్రైవేటు భూములన్నింటినీ ప్రదర్శిస్తున్నాం. అభ్యంతరాలుంటే చెప్పమంటున్నాం. ఎస్ఎల్ఆర్, ఆర్ఆర్, 1బీ రిజిస్టర్, 22ఏ జాబితా అన్నింటినీ పారదర్శకంగా పెడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు. భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసుల పేర్ల నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వేలో రికార్డు అయిన తప్పులు, భూకబ్జాలు, అసైన్డ్ భూముల పరాధీనం, నిషిద్ధ భూములు, 22ఏ నుంచి తొలగింపు.. వీటన్నింటినీ పరిశీలిస్తాం. సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం. ఒకసారి రికార్డు అప్‌డేట్ అయిన తర్వాత పట్టాదారు పాస్ పుస్తకాలిస్తాం. క్యూఆర్ కోడ్ కూడా పెట్టి, జియో ట్యాగింగ్ కూడా చేస్తామని వివరించారు. ఎప్పటికప్పుడు రికార్డులను పరిశీలించుకునే అవకాశం లభిస్తుందన్నారు. నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకొని అన్నింటినీ పూర్తిచేస్తామని తెలిపారు.

### మీ ఇంటి జాగా మీకిచ్చే బాధ్యత మాది

ఇక్కడ గ్రామంలో బీసీ కాలనీ.. అతిపెద్ద సమస్య. 176 ఇంటి జాగాలు.. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చాం. ఈరోజు ఈ జాగాలను 22ఏకి ఎక్కించి ఇది మీ భూమి కాదు.. ప్రభుత్వ భూమి అని చెప్పి ఇబ్బందిపెట్టే పరిస్థితికి వచ్చారు. మీ అందరికీ ఒకటే హామీ ఇస్తున్నాం.మీకు భేషరతుగా పట్టాలిచ్చే బాధ్యత మేము తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. 22ఏ జాబితాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చట్టపరంగా పరిశీలించి చేసి వారి పట్టాలు వారికిచ్చేలా చేస్తాం. ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనేది తన ఆలోచనని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారు.



# రైతు శ్రేయస్సే లక్ష్యం

- ధాన్యం మిల్లుకు చేరగానే రైతుల అకౌంట్లో డబ్బులు
- సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు
- తేమశాతం నిర్ధారించడంలో కచ్చితత్వం ఉండాలి
- పెట్టుబడి నియంత్రించి.. ఆదాయం పెంచేలా చర్యలు
- స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- గంగూరు రైతు సేవా కేంద్రం సందర్శన



పెనమలూరు (చైతన్య రథం): ధాన్యం సేకరణలో ఎక్కడా తప్పు జరగడానికి వీల్లేదు. తేమశాతంలో కచ్చితత్వం ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగితే రైతులకు శ్రమ తగ్గడంతోపాటు ఉత్పత్తిని పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. పెట్టుబడి తగ్గించి రైతులను అప్పుల ఊబి నుంచి బయటకు తీసుకొచ్చి ఉపశమనం కలిగించడంతో పాటు ఆదాయం పెంచాలన్నదే తమ సంకల్పమన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరు రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలును పరిశీలించారు. రైతులనుంచి ధాన్య సేకరణ ఎలా చేస్తున్నారో సీఎంకు రైతు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. అనంతరం తాము ధాన్యం ఎలా అమ్ముతున్నదీ సీఎంకు రైతులు వివరించారు. గతేడాదికంటే ఈ ఏడాది పంట ఎక్కువగా వచ్చిందని, మిషన్ కోతవల్ల ఎకరానికి ఐదారు వేలు కలిసి వచ్చిందని రైతులు చెప్పారు. కోసిన గడ్డిని బయోఫ్యూయల్ ప్లాంట్ వాళ్లు తీసుకుంటే మరో రూ.5 వేల వరకూ వస్తుందని రైతులకు సీఎం తెలిపారు. ధాన్యంకొన్న 48 గంటల్లోనే డబ్బులు జమ అవుతున్నాయా? అని సీఎం అడగ్గా... డబ్బులు కరెక్టుగానే వస్తున్నాయని రైతులు సమాధానమిచ్చారు. ప్రొక్యూర్మెంట్‌కు షెడ్యూలింగ్ మొత్తం ఒకటిగా లేదా... వేర్వేరుగా పంట కోత కోస్తే పార్ట్ షెడ్యూలింగ్ ఇస్తామని సిఎంకు సేవాకేంద్రం సిబ్బంది వివరించారు. సాగు చేస్తున్న పొలాన్నిబట్టి రైతుకు దిగుబడి ఎంత వస్తుందో కూడా నమోదు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. అనంతరం ధాన్యం తేమశాతాన్ని ఎలా గణిస్తారో స్వయంగా సీఎం చంద్రబాబు పరిశీలించారు. తేమశాతంలో సేవాకేంద్రం వద్ద ఎంత రీడింగ్ వస్తే మిల్లులో కూడా అంతే రావాలని, మార్పు వస్తే చర్యలు తీసుకుంటామని సీఎం అన్నారు.

### ఒకరోజు ముందుగానే రైతులకు ధాన్యం డబ్బులు

రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం తేమశాతం పరిశీలించిన అనంతరం మిల్లుకు చేరిన వెంటనే రైతుల అకౌంట్లో డబ్బులు వేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నాం. ఒకరోజు మందుగానే రైతులకు ధాన్యం డబ్బులిస్తే మరింత సంతోషిస్తారు. క్షేత్రస్థాయిలోకి నేను వచ్చింది రైతులతో మాట్లాడటానికే. మీ సూచనలు, సలహాలు కూడా తీసుకునేందుకు వచ్చాను. ఏ పంట పండిస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో రైతులు ఆలోచించుకోవాలి. భూమి, వాతావరణ పరిస్థితులు అంచనా వేసుకుని పంట సాగు చేయాలి. నీళ్లు సరైన సమయంలో ఇవ్వకపోవడంతోనే రైతులు నష్టపోతున్నారు. అకాల వర్షాలతో అప్పులపాలవుతున్నారు. గత 5 సంవత్సరాలు కాలువల్లో పూడిక తీయలేదు. పట్టిసీమ ద్వారా సకాలంలోనే వరినాట్లకు నీరందిస్తాం. వ్యవసాయం మన సంస్కృతి, వ్యసనం. రైతుకు ఒక్కరోజు పొలం చూడకపోయినా నిద్రరాదు. సొంత భూమిలో చేసినా, కౌలుకు చేసినా రైతులకు ఆదాయం రావాలి. ధాన్యం ఆరబెట్టేందుకు రైతులు కోరిన విధంగా డ్రయర్ మిషన్లు పొలం వద్దకే పంపే ఏర్పాటు చేస్తాం' అని సీఎం అన్నారు. కాలువలపై ఆక్రమణలవల్ల నీరు సరిగా రావడం లేదని అధికారులు సీఎంకు తెలపగా... వాటిని తీసేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంట దిగుబడి సరిగారాని రైతుకు బెస్ట్ ప్రాక్టీసస్ ఆచరించి పంట దిగుబడి పెంచేలా అధికారులు గైడ్ చేయాలన్నారు. ఏ పంటకు ఎంత డిమాండు ఉంది, మార్కెటింగ్ ఎలాగనేది కూడా రైతులకు అధికారులు చెప్పాలన్నారు. అనంతరం రైతులకు సీఎం చంద్రబాబు టార్పాలిన్ పరదాలు పంపిణీ చేశారు.







# ఓర్వకల్లులో రూ.14 వేల కోట్ల పెట్టుబడులు

- రాష్ట్ర మంత్రి టీజీ భరత్ వెల్లడి
- మంత్రి నారా లోకేష్‌తో సెమీకండక్టర్ కంపెనీ ప్రతినిధుల సమావేశం
- చర్చల అనంతరం పెట్టుబడులకు సుముఖత
- వచ్చే నెలలో సీఎం చంద్రబాబు సమక్షంలో ఎంఓయూ



అమరావతి (చైతన్యరథం): కర్నూలు జిల్లా ఓర్వకల్లు పారిశ్రామిక పార్కులో రూ.14 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి భరత్ చెప్పారు. సెమీకండక్టర్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్, ఇండియా దేశాలకు చెందిన కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. అమరావతిలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కంపెనీ ప్రతినిధులు సమావేశమైనట్లు మంత్రి భరత్ తెలిపారు. రాయలసీమలోని ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ పెట్టుబడులకు ఎంతో అనుకూలమైన ప్రాంతమని సమావేశంలో వారికి వివరించినట్లు ఆయన తెలిపారు. చర్చల అనంతరం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్‌లో రూ.14వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ప్రతినిధులు ముందుకొచ్చారన్నారు. జనవరి రెండవ వారంలో సీఎం చంద్రబాబు సమక్షంలో కంపెనీతో ఎంఓయూ చేసుకోనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ దూరదృష్టితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల పారిశ్రామిక అభివృద్ధిని పెంచడమే కాకుండా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు రానున్న రోజుల్లో మరెన్నో పెట్టుబడులు వస్తాయన్నారు. సీఎం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి భరత్ చెప్పారు. ఆవిష్కరణలు, పురోగతికి కేంద్రంగా కర్నూలు జిల్లా మారబోతుందని మంత్రి భరత్ పేర్కొన్నారు.

# వేగంగా ధాన్యం సేకరణ

- గత ప్రభుత్వంకన్నా రెట్టింపు స్థాయిలో సేకరణ
- ఇప్పటికి.. 21.04 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు
- గత ఏడాది ఇదే సమయానికి 12.55 లక్షల మెట్రిక్ టన్నులే
- గత ప్రభుత్వంలో చెల్లింపులు ఆపేసి.. రైతులకు వేధింపులు
- 93 శాతం రైతులకు 24 గంటల్లో సొమ్ము జమ చేశాం
- త్వరలో అందుబాటులోకి సైలోస్ సిస్టమ్
- ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీలు
- రైతులకు నచ్చిన మిల్లులో ధాన్యాన్ని అమ్ముకోవచ్చు
- గంగూరు మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు



పెనమలూరు/ గంగూరు (చైతన్య రథం): 'రాష్ట్రంలో ధాన్యం సేకరణ చాలా వేగంగా జరుగుతోంది. రైతుల నుండి సకాలంలో పౌరసరఫరా శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఇదే సమయానికి 12.55 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తే... నేడు మా ప్రభుత్వంలో ఇప్పటికే 21,04,233 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశాం. రాష్ట్రంలో 3,20,703 మంది రైతులనుంచి ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



వెల్లడించారు. పెనమలూరు నియోజకవర్గం, గంగూరులో రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలను పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమయ్యారు. రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..."గత ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా వేధించడంతో రైతాంగం బాగా నష్టపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ధాన్యం కొనుగోలు చేసిన కేవలం 48 గంటల్లోనే రైతులకు డబ్బు చెల్లిస్తున్నాం. 93శాతం మంది రైతులకు 24 గంటల్లోపే చెల్లించాం. రైతులనుంచి ధాన్యం కొన్నందుకు రూ.4,730 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ధాన్యంలో తేమ శాతంలో తేడాలు లేకుండా చూడాల్సిన అవసరం ఉంది. గోతాల్లో నింపిన గింజలు తేమశాతం పేరుతో వెనక్కి రాకూడదు' అని అన్నారు.

## సైలోస్ సిస్టంతో అధిక లాభం

'ధాన్యంలో తేమ శాతం తగ్గించేందుకు వివిధ ప్రాంతాల్లో డ్రైయర్స్ కూడా పెట్టాం. సేకరించిన ధాన్యంలో కేవలం 23 శాతం ధాన్యం మాత్రమే డ్రైయర్స్ ద్వారా ఆరబెడుతున్నారు. రైతుల ఆదాయం పెంచేందుకు చేపట్టాల్సిన జాగ్రత్తలను తప్పకుండా తీసుకుంటాం. గతంలోకంటే రైతులు ఇప్పుడు చాలా ఆనందంగా ఉన్నారు. గతంలోకంటే ఇప్పుడు పంట దిగుబడి ఎక్కువగా వస్తుందని రైతులే చెప్తున్నారు. గత ప్రభుత్వం సరిగా ధాన్యం కొనుగోలు చేయలేదు. చేసినా సమయానికి డబ్బులు ఇవ్వలేదు. త్వరలో సైలోస్ సిస్టమ్ కూడా రైతులకు అందుబాటులోకి తీసుకుని రావాలని చూస్తున్నాము. సైలోస్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే రైతులు కావాల్సిన సమయంలో పంటను అమ్ముకునే అవకాశం ఉంటుంది. దీంతో నిల్వపెట్టిన ధాన్యానికి ఎక్కువ రేటు వస్తుంది. ఎంటీయూ 1262 గత ఏడాది కృష్ణా జిల్లాలో 3,582 మెట్రిక్ టన్నులు దిగుబడి ఇస్తే.. ఈ ఏడాది 32,859 మెట్రిక్ టన్నులు దిగుబడిని ఇచ్చింది. ఇతర జిల్లాల్లోనూ ఈ పంట దిగుబడి ఎక్కువగా ఉంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ఆకస్మిక తనిఖీలు ఉంటాయి

'సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించి రైతులకు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది. వినియోగదారుల అవసరాల మేరకు, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను పండించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ పెట్టుబడితో రైతులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తాం. పురుగు మందుల వాడకం కూడా తగ్గించాలి. దీని ద్వారా కూడా రైతులకు మంచి ధర లభిస్తుంది. డ్రోన్ల ద్వారా పురుగుమందుల పిచికారీ ఎక్కువవుతోంది. గతంలో తుఫాన్ సమయంలో పంట చేతికి వచ్చినా సరే పొలాల్లో ఉండిపోయేది. దీంతో పంట కుళ్లిపోయేది. పంట పొలాల్లో నీరు నిల్వ లేకుండా అధికారులు చూడాలి. రోడ్లు ఎలా ఉన్నాయో చూస్తాను. ప్రజలనుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటాను. భవిష్యత్తులో ధాన్యం సేకరణ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తా. రైతులు ఏ మిల్లులో ధాన్యం అమ్ముకోవాలనుకుంటే ఆ రైస్ మిల్లులో అమ్ముకోవచ్చు. రైతు అనుకూలతను బట్టి తానే ఎంచుకునే సదుపాయం కల్పిస్తాము. దళారీ వ్యవస్థపై కచ్చితమైన చర్యలుంటాయి. దళారీ వ్యవస్థ ఉండేందుకు వీల్లేదు. గోనె సంచులు ఎక్కడనుంచి వెళ్లాయో అనే దానిపై కచ్చితంగా ఉంటాం. బియ్యం అక్రమ రవాణాను అరికడతాం. బియ్యం స్మగ్లింగ్, రీసైక్లింగ్ విషయంలో కఠినంగా ఉంటాం' అని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



















పెనమలూరు నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన కృష్ణాజిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు. తనను చూసేందుకు వచ్చిన ధనేకుల ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులకు అభివాదం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు.



# రాజనీతిజ్ఞుడిని కోల్పోయాం

**చౌతాలా మృతికి సీఎం చంద్రబాబు నివాళి**



అమరావతి (చైతన్య రథం): సుప్రీమో మరియు హర్యానా మాజీ ముఖ్యమంత్రి ఓం ప్రకాష్ చౌతాలా మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'అనుభవజ్ఞుడైన నాయకుడు మరియు రాజనీతిజ్ఞుడు, అతను తన జీవితంలోని దశాబ్దాలపాటు ప్రజా సేవకు అంకితం చేశాడు. హర్యానా యొక్క రాజకీయ దృశ్యాన్ని ఆకృతి చేశాడు. ఆయన కృషి, వారసత్వం ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ఆయన కుటుంబానికి, ఆత్మీయులకు, మద్దతుదారులకు హృదయపూర్వక సానుభూతి' అని సీఎం చంద్రబాబు తన ఎక్స్ వేదికపై పోస్టు చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ హష్మి కుమార్తె మృతికి సంతాపం

హైదరాబాద్ లో సీనియర్ జర్నలిస్ట్, సియాసత్ పత్రిక మాజీ చీఫ్ రిపోర్టర్ మహ్మద్ షహబుద్దీన్ హమీద్ హష్మి కుమార్తె అమ్మారా అఫ్షేమ్ (24) మృతిపై సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో నిన్న గాయపడిన అఫ్షేమ్ చికిత్స పొందుతూ ఈరోజు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసి తనెంతో కలతకు గురైనట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. హష్మి కుటుంబానికి ముఖ్యమంత్రి ప్రగాఢ సాను భూతి తెలిపారు.ఎంతో భవిష్యత్‌ఉన్న కుమార్తె మృతి హష్మి కుటుంబంలో తీవ్ర విషాదం నింపిందని సీఎం అన్నారు. ఈ కఠిన సమయంలో ఆ కుటుంబానికి మనో ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ముఖ్య మంత్రి చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## కోవెలమూడి మృతికి సంతాపం

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఇంఛార్జ్ కోవెలమూడి రవీంద్ర తండ్రి నారాయణరావు మృతిపట్ల సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. తనకు ఎంతో సుపరిచితులైన నారాయణరావు మరణ వార్త తనను ఆవేదనకు గురి చేసిందన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కోవెలమూడి రవీంద్ర కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సానుభూతి ప్రకటించారు.

# 23న విజయవాడలో క్రిస్మస్ తేనేటి విందు

అమరావతి (చైతన్యరథం): క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 23వ తేదీన విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం తేనేటి విందు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. లబ్బీపేటలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో 23న సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తేనేటి విందు కార్యక్రమానికి క్రైస్తవ కుటుంబ సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మక ఇన్నోవేషన్ యూనివర్సిటీ

- ఫిజిక్స్ వాలాతో ఏపీ ప్రభుత్వం ఎంఓయూ
- ఉన్నత విద్య ఆధునీకరణ కోసం టీబీఐతో మరో ఒప్పందం
- యువతకు ప్రపంచస్థాయి అవకాశాలే ప్రధాన లక్ష్యం
- మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెండు కీలక ఒప్పందాలు



అమరావతి (చైతన్యరథం): అధునాతన సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా ఆవిర్భవిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో డీప్-టెక్ ను అభివృద్ధి చేయడంలో భాగంగా రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకుంది. ఫిజిక్స్ వాలా (PW) ఎడ్యుటెక్ కంపెనీ తన పరిశ్రమ భాగస్వామి అమెజాన్ వెబ్ సర్వీసెస్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ-ఫోకస్డ్ ఫస్ట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ (IoE)...యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ (UoI)ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏపీలో ఉన్నత విద్యను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ (టీబీఐ)తో రాష్ట్ర ప్రభుత్వం మరో ఒప్పందం చేసుకుంది.

ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య,ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో శుక్రవారం ఫిజిక్స్ వాలా, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు వేర్వేరుగా ఏపీ ప్రభుత్వంతో ఎంఓయూలు చేసుకున్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటయ్యే ఇన్నోవేషన్ విశ్వ విద్యాలయం.. అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్స్‌ను ఏకీకృతం చేసే దిశగా పని చేస్తుంది. పరిశోధన, విద్య, ఉపాధిలో కీలక సవాళ్లను పరిష్కరించడంపై దృష్టిసారిస్తుంది. హబ్-అండ్-స్పోక్ మోడల్‌ను అనుసరించి ఇన్నోవేషన్ యూనివర్శిటీ సెంట్రల్ హబ్‌గా పనిచేస్తుంది. దీనిద్వారా విభిన్న నేపథ్యాలు, ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు సమకాలీన, హైబ్రిడ్ విద్యను అందుబాటులోకి తెస్తారు. ఆన్‌లైన్, వ్యక్తిగత అభ్యసన అనుభవాలను ఇంటిగ్రేట్ చేస్తారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్ వంటి పరిశ్రమ భాగస్వామితో ఫిజిక్స్ వాలా కలిసి పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ వాలా ఫౌండర్ అండ్ సిఇఓ అలఖ్ పాండే, కో ఫౌండర్ ప్రతీక్ బూబ్, పీడబ్ల్యు ఫౌండేషన్ హెడ్ విజయ్ శుక్లా, డైరెక్టర్ సోన్ వీర్ సింగ్, హెడ్ ఆఫ్ ఇన్నొవేషన్స్ దినకర్ చౌదరి పాల్గొన్నారు.

### ప్రపంచస్థాయి ప్రమాణాలతో యువతకు శిక్షణ లక్ష్యం

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కృత్రిమ మేధ(ఏఐ)లో ఏపీ యువతను నెం.1గా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా ఈఒప్పందాలు జరిగాయని తెలిపారు. అధునాతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లడం, అందుకు ఏపీ యువతను సన్నద్ధం చేయడమే తమ లక్ష్యమన్నారు. పరిశ్రమల డిమాండ్, ప్రమాణాలకు అనుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్‌పై యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ దృష్టి సారిస్తుందని చెప్పారు. అధునాతన సాంకేతికత, విద్యను ఏకీకృతం చేయడానికి కృషిచేస్తుందని చెప్పారు. టాలెంట్ డెవలప్‌మెంట్, నాలెడ్జి క్రియేషన్‌లో ఏపీని బలోపేతం చేయాలని ఫిజిక్స్ వాలా సంస్థను కోరారు. ఏపీని ఏఐ హబ్‌గా తీర్చిదిద్దేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని, ఇందుకోసం ఏఐలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక, నెక్స్ట్ జనరేషన్ నైపుణ్యాలకు మార్గం సుగమం చేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### ఇన్నొవేషన్ వర్సిటీపై రూ.1000 కోట్ల పెట్టుబడులు

ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకుడు, సిఇఓ అలఖ్ పాండే మాట్లాడుతూ... ప్రభుత్వంతో తాము కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఏపీలో ఇన్నొవేషన్ విశ్వవిద్యాలయం స్థాపనలో తొలి అడుగుగా పేర్కొన్నారు. ఇందుకు యుఎస్ జీఎస్‌వీ వెంచర్స్, ఇతర పెట్టుబడిదారుల ద్వారా రూ.1000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపారు. అకడమిక్ లెర్నింగ్‌ని ఇండస్ట్రీతో మిళితం చేసే సంస్థను రూపొందించడానికి యూనివర్సిటీ ఆఫ్ ఇన్నొ వేషన్ పనిచేస్తుందని పాండే అన్నారు. ఫిజిక్స్ వాలా సహ వ్యవస్థాపకుడు ప్రతిక్ బూబ్ మాట్లాడుతూ... నిరంతరం అభివృద్ధి చెందుతున్న జాబ్ మార్కెట్‌లో అభ్యాసకులకు అవసరమైన నైపుణ్యాలను అందించడంలో యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ సహకరిస్తుందని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు అసమాన ఆలోచనల ఫలితంగానే యూనివర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ వంటి దార్శనిక ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నాయని తెలిపారు. చురుకైన విధానాలు, నిర్ణయాత్మక నాయకత్వం ఏపీకి వచ్చేందుకు తమను ఆకర్షించాయని చెప్పారు. జీఎస్‌వీ వెంచర్స్ మేనేజింగ్ పార్టనర్ డెబోరా క్వాజో మాట్లాడుతూ... విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు తాము ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం ద్వారా డీప్-టెక్, ఏఐ శక్తితో విద్యా రంగంలో విస్తృతస్థాయి ఆవిష్కరణల కోసం ఒక నమూనాను సృష్టించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. యూని వర్సిటీ ఆఫ్ ఇన్నోవేషన్ స్థాపన ఏపీ ప్రభుత్వ దృక్కో ణాన్ని ప్రతిబింబిస్తోందని చెప్పారు.

## ఉన్నత విద్య ఆధునీకరణకు టీబీఐతో ఒప్పందం

ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత విద్య వ్యవస్థను ఆధునీకరించేందుకు టోనీ బ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టీబీఐ)తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేసింది. ఈ కార్యక్ర మంలో టీబీఐ కంట్రీ డైరెక్టర్ వివేక్ అగర్వాల్, అసో సియేట్ ముంజులూరి రాగిణీరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యంగా వివరించారు. అంతర్జాతీయంగా విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఏపీ ఉన్నత విద్యలో చేయాల్సిన మార్పు లపై రాష్ట్రప్రభుత్వానికి టీబీఐ సలహాలు ఇస్తుంది. ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే విద్యా విధానాలను గుర్తిస్తుంది. విశ్వవిద్యాలయా లు, పాలిటెక్నిక్ కళాశాలల్లో తృతీయ విద్య ల్యాండ్ స్కేప్‌ను మెరుగుపర్చడానికి కృషిచేస్తుంది. ఏపీలో సమగ్ర, స్థిరమైన ఆర్థికవృద్ధికి వేదిక ఏర్పాటుకు అవస రమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది.

ప్రస్తుత వ్యవస్థ లో నైపుణ్య అంతరాలను గుర్తించి గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీ స్‌లను అమలుచేసేందుకు ఏపీ ప్రభుత్వంతో టీబీఐ కలసి పనిచేస్తుంది. ఇందుకు అవసరమైన సమగ్ర రోడ్ మ్యాప్‌ను అభివృద్ధి చేయడంలో సహకరిస్తుంది. టీబీఐ అనేది ప్రభావవంతమైన పరిష్కారాలను అందించడానికి ప్రముఖ నాయకులతో కలిసి పనిచేసేందుకు ఏర్పా టు చేసిన ప్రపంచ ప్రసిద్ధ సంస్థ. ప్రముఖ నాయకుల ప్రతిష్ఠాత్మకమైన ఆలోచనలను ప్రత్యక్ష ఫలితాలుగా మార్చడంలో టీబీఐ సహాయపడుతుంది. నేతల ఆలోచ నలకు అనుగుణంగా అర్థవంతమైన పురోగతిని అందిం చడానికి వీలు కల్పిస్తుంది. టీబీఐ.. ముఖ్యంగా అధు నాతన సాంకేతికతల కోసం స్ట్రాటజీ, పాలసీ, డెలివరీ విధానాలపై నిపుణుల సలహాలను అందిస్తుంది. ప్రపం చవ్యాప్తంగా 40కి పైగా దేశాల్లో 800 మంది ప్రఖ్యాత రాజకీయ వ్యూహకర్తలు, పాలసీ నిపుణులు, డెలివరీ ప్రాక్టీషనర్లు, సాంకేతిక నిపుణుల బృందంతో టీబీఐ 100కి పైగా ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. ప్రజా జీవ నాన్ని మెరుగుపర్చడమే లక్ష్యంగా, ప్రభుత్వాధినేతల ఆలోచనలకు అనుగుణంగా ఉత్తమ విధానాల రూపకల్పనకు టీబీఐ కృషి చేస్తోందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# మంగళగిరిలో విజయ్ డిజిటల్ 'ది ఎలక్ట్రానిక్స్ సూపర్ స్టోర్'ను ప్రారంభించిన మంత్రి లోకేష్

- పాల్గొన్న కూటమి నేతలు, కార్యకర్తలు






మంగళగిరి (చైతన్యరథం): పాత మంగళగిరిలో విజయ్ డిజిటల్ షోరూమ్ నిర్వాహకులు నూతనంగా ఏర్పాటుచేసిన ఎలక్ట్రానిక్స్ సూపర్ స్టోర్‌ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా షోరూమ్ వద్దకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు, కూటమి నేతలు, కార్యకర్తలు రెడ్ కార్పెట్‌తో ఘన స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి స్టోర్ సముదాయాన్ని మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. షోరూమ్ మొత్తం కలియతిరిగి ఎలక్ట్రానిక్స్ పరికరాలను పరిశీలించారు. విజయ్ డిజిటల్ షోరూమ్ ప్రస్థానం, అభివృద్ధి, బ్రాంచ్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఫొటోలు దిగారు. కార్యకర్తలు, సామాన్య ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పాల్గొన్నారు.

# జీసస్ చూపిన మార్గం అనుసరణీయం

- అందరూ ప్రేమ, దయ, కరుణ అలవర్చుకోవాలి
- సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి లోకేష్ ఉద్బోధ
- మంగళగిరి నిర్మలా కళాశాలలో ఆహ్లాదకరంగా కార్యక్రమం
- ఆకట్టుకున్న సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు







మంగళగిరి(చైతన్యరథం): ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ అందరూ అలవర్చుకోవాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్బోధించారు. మంగళగిరి సమీపంలో ఆత్మకూరులోని నిర్మల ఫార్మశీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంత్రి రాకను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అందరూ పండుగను సంతోషంగా జరుపుకోవాలి. ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉంది. సిస్టర్స్ నన్ను కలిసినప్పుడు నాకు చిన్నప్పటి పాఠశాల రోజులు గుర్తుకు వచ్చాయి. అప్పుడు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేవారు. క్రిస్మస్ అంటే ప్రేమ, దయ, కరుణ. మనమేంటో ఇతరులకు తెలియజెప్పడం. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, శాంతిని కలిగి ఉండాలని జీసస్ బోధించారు. 2019 నుంచి మంగళగిరిలో నా ప్రయాణాన్ని ప్రారంభించాను. అప్పటి ఎన్నికల్లో ఓటమి చెందాను. ఓటమి నుంచే పాఠాలు నేర్చుకున్నాను. ఎన్ని




ఓటములు ఎదురైనా మనోధైర్యాన్ని కోల్పోకూడదు. వైఫల్యం విజయానికి సోపానం. అందుకు నేనే ఉదాహరణ. దేవుడు మనకు అనేక పరీక్షలు పెడతాడు. వాటన్నింటిని కృషి, పట్టుదల, కఠోర శ్రమతో అధిగమించాలి. దేవుడు ప్రతి ఒక్కరికి శక్తినిస్తాడు. మన గురించి కాకుండా సమాజం గురించి కూడా ఆలోచించాలి. దేశానికి నువ్వేమి చేశావని గుర్తుంచుకోవాలి. వందేళ్ల స్వతంత్ర భారత్ దిశగా పయనిస్తున్న సమయంలో 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. ఇందుకు యువత తమవంతు బాధ్యత వహించాలి. మా కుటుంబంలో కూడా క్రిస్మస్‌తో పాటు అన్ని పండుగలను జరుపుకుంటాం. ప్రతిఒక్కరు ఇతరుల పట్ల సహనంతో వ్యవహరించి మన సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి లోకేష్ అన్నారు.

నిర్మల ఫార్మశీ కళాశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదభరిత వాతావరణంలో కొనసాగాయి. ముందుగా కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు నిర్వాహకులు, విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది ఘనస్వాగతం పలికారు. ప్రార్థనా గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అకడమిక్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అనంతరం మంత్రి లోకేష్‌ను శాలువా, మెమెంటోతో కళాశాల నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్, ఆంధ్ర లయోల కాలేజీ "జూ-జీ ఫౌండర్, డైరెక్టర్ బాల బొల్లినేని, రివరెండ్ సిస్టర్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ యు.షౌరీలు, రివరెండ్ సిస్టర్, కళాశాల కరస్పాండెంట్ జి.నిర్మల జ్యోతి, ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాములరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
























# మంగళగిరిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా

- ప్రజలు నాపై పెట్టిన బాధ్యతలన్నీ నెరవేరుస్తా
- మంగళగిరిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటన
- బాప్టిస్టుపేటలో క్రిస్మస్ స్టార్ ఆవిష్కరణ
- ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్ సెమీ క్రిస్మస్ వేడుకల్లోనూ పాల్గొన్న మంత్రి





మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి నియోజక వర్గాన్ని తన గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని, ప్రజలు తనపై పెట్టిన బాధ్యతను తూ.చ తప్పకుండా నెరవేరుస్తానని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. మంగళగిరి పట్టణంలో బాప్టిస్టు పేటలో, ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్‌లో శుక్ర వారం రాత్రి ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు.బాప్టిస్టుపేట యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన 45 అడుగుల అతిపెద్ద క్రిస్మస్ స్టార్‌ను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. క్రైస్తవసోదరులకు మంత్రి లోకేష్ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. క్రిస్మస్ అంటే మనదగ్గర ఉంది లేనివాళ్లకు ఇవ్వడం.. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడం అని వివరించారు. 2019లో 21 రోజుల ముందు మంగళగిరి నియోజక వర్గానికి వచ్చా. నేనేంటో మీకు తెలియదు. మీరేంటో నాకు తెలియదు. ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయాను. తర్వాత ఎక్కడికీ వెళ్లకుండా కసితో పనిచేశా. 2024 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ప్రజలు నన్ను ఆశీర్వదించా రు. దేవుడు ఒక్కొక్కరికి ఒక్కో కష్టంపెడతాడు.



పరీక్షను జయించే శక్తి కూడా ఇస్తాడు. నేను 5 ఏళ్లు కష్టపడ్డా. నాపై అక్రమంగా 23 కేసులు పెట్టారు. 226 రోజుల పాటు 3,132 కి.మీల పాదయాత్ర చేశా. ఇప్పుడున్న తరం చిన్న ఎగ్జామ్ ఫెయిల్ అయితేనే ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. అందరూ ధైర్యంగా ఉండాలి. ఏసు ప్రభు అందరం కలిసిమెలిసి ఉండాలని చెప్పారు. కష్టా ల్లో ఉన్నవారిని వ్యక్తిగతంగా ఆదుకోవాలి. ప్రజలు కలిసికట్టుగా ఉంటే సమాజంలో విప్లవం వస్తుంది. 2024 ఎన్నికల్లో అది చూశామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## యుద్ధప్రాతిపదికన ఇళ్ల పట్టాల మంజూరు

గత 6నెలల కాలంలో మంగళగిరి నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల పట్టాలు మంజూరుచేస్తాం.దీని కోసం ఇప్పటికే పనులు ప్రారంభించాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,తాగునీరు అందించడంతోపాటు అండర్ గ్రౌండ్ పవర్, గ్యాస్ అందిస్తాం. కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు చేపడతాం. నియోజకవర్గ వ్యాప్తంగా 85 పార్కులను అభివృద్ధి చేస్తాం. అందుకు సంబంధించిన ప్రక్రియ కూడా ప్రారంభించాం. అన్నీ క్రమపద్ధతిలో చేస్తాం. గత ఎన్నికల్లో నాకు అండగా నిలబడ్డారు. అందువల్లే కేబినెట్‌లో మంగళగిరి నియోజకవర్గం గురించి పోరాడగలుగుతున్నా. ఇప్పటికే వంద పడకల ఆసుపత్రి మంజూరు చేయించాం. నియోజకవర్గంలో అనేక కంపెనీలు రాబోతున్నాయి. యువతకు స్థానికం గానే ఉద్యోగాలు కల్పిస్తామని లోకేష్ వెల్లడించారు.

## ఆంధ్రరాష్ట్ర పోలీసులకు పూర్వవైభవం

ఏపీఎస్పీ 6వ బెటాలియన్ క్యాంప్‌లో ఏర్పాటుచేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రి నారా లోకేష్ మాట్లాడు తూ..1995లో ఆంధ్రరాష్ట్ర పోలీసులు నెం.1గా ఉండే వారు. గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం పోలీసు వ్యవస్థ ను వ్యక్తిగత కక్ష సాధింపు కోసం వాడుకున్నారు. నాపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారు. ఆంధ్రరాష్ట్ర పోలీసులకు పూర్వవైభవం తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉంది.మన బెటాలియన్ రాజధానిలో ఉంది. రాబోయే రోజుల్లో మన బెటాలియన్ కీలకపాత్ర పోషి స్తుంది. పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరి స్తామని, గత ప్రభుత్వ పెండింగ్ బకాయిలు చెల్లిస్తా మని లోకేష్ హామీ ఇచ్చారు.ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో కూటమి నేతలతో పాటు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్కేటర్ జెస్సీరాజ్‌కు కేంద్ర ప్రభుత్వ పురస్కారం

- ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2025కు ఎంపిక
- క్రీడా విభాగంలో జెస్సీని ఎంపిక చేసిన కేంద్రం
- చిన్న వయసులోనే ప్రపంచ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ కైవసం
- 26న ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకోనున్న జెస్సీ
- ఇప్పటి వరకు 50 రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ పతకాలను సాధించిన జెస్సీ






మంగళగిరి (చైతన్యరథం): అంతర్జాతీయ స్కేటింగ్ వేదికపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ప్రపంచ క్రీడా ప్రముఖుల మన్ననలు పొందిన మంగళగిరికి చెందిన క్రీడాకారిణి జెస్సీరాజ్‌ను ప్రతిష్టాత్మకమైన ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025 వరించింది. 14 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ పతకం సాధించి ప్రపంచ క్రీడావనిపై మువ్వెన్నల జెండాను ఎగుర వేసిన జెస్సీని అత్యున్నత పురస్కారంతో భారత ప్రభు త్వం గౌరవించనుంది. ఈనెల 26వ తేదీన ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగాఈ అవార్డును అందుకోనుంది.

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ను ప్రతి ఏటా దేశంలోని 25 మంది చిన్నారులకు కేంద్రం అందిస్తుంది. వివిధ అంశాల్లో విభిన్న ప్రతిభ చూపిన చిన్నారులను పారదర్శకంగా ఈ పురస్కారానికి జ్యూరీ ఎంపిక చేస్తుంది. 2025 పురస్కారానికి సంబంధించిన జాబితాను ఈ నెల 17వ తేదీన కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశు, సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. క్రీడా విభాగంలో జెస్సీరాజ్ పేరును కేంద్ర ప్రస్తావించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ పటమటలోని ఎన్ఎస్ఎం స్కూల్‌లో జెస్సీరాజ్ ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతోంది.

## చిన్న వయసులోనే..:

ప్రస్తుతం 14 ఏళ్ల వయసున్న జెస్సీ రాజ్ తన తొమ్మిదో ఏట నుంచే స్కేటింగ్ శిక్షణ ప్రారంభించింది. చిన్న వయసులోనే స్కేటింగ్‌పై ఇష్టాన్ని పెంచుకుంది. ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులు మాత్రపు రాధ, సురేష్ గమనించి అటుగానే జెస్సీరాజ్‌ను నడిపించారు. కోచ్ సింహాద్రివద్ద స్కేటింగ్‌లో శిక్షణ ఇప్పించారు. ఆది లో ఇబ్బందులు పడినా శిక్షణను వదల్లేదు. పడి లేచిన కెరటంలా కేవలం ఐదేళ్లలోనే ప్రపంచ స్కేటర్ల చూపు ను తనవైపుకు తిప్పుకుంది.జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి నుంచి ఆసియా కప్, ప్రపంచ కప్ పోటీల్లో రాణిస్తూ దేశ క్రీడాఖ్యాతిని ప్రపంచానికి చాటింది. ఇప్పటి వరకు 50 పతకాలను తనఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది న్యూజిలాండ్‌లో జరిగిన ప్రపంచ ఓషియానిక్ ఛాంపి యన్‌షిప్‌లో తనకంటే పెద్ద వయసువాళ్లతో తలపడిం ది. ఇన్‌లైన్ ఫ్రీ స్కేటింగ్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి.. ప్రపంచ దేశాల క్రీడాకారులను వెనక్కి నెట్టి భారత దేశానికి బంగారు పతకాన్ని అందించింది.

## మంత్రి నారా లోకేష్ చొరవతో..

ప్రపంచ పతకంతో రాష్ట్రానికి చేరుకున్న జెస్సీరాజ్ ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని,క్రీడాకారులకు సముచిత స్థానం కల్పిం స్తుందని మంత్రి పేర్కొంటూ.. జెస్సీరాజ్‌ను ప్రోత్సహిం చారు. ఈ ఏడాది కేంద్ర బాల పురస్కార్‌కు జెస్సీని ఎంపిక చేయాలని కోరుతూ కేంద్రానికి మంత్రి లోకేష్ లేఖ రాశారు. మంత్రి లోకేష్ సిఫార్సులతో ఈ అవార్డు కు జెస్సీరాజ్‌ను కేంద్రం ఎంపిక చేసినట్లు ఆమె తల్లి దండ్రులు రాధ, సురేష్ చెబుతున్నారు. తన కుమార్తెను కేంద్ర పురస్కారానికి సిఫార్సు చేసిన మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభినందనల వెల్లువ

కేంద్ర పురస్కారానికి ఎంపికైన జెస్సీరాజ్‌కి గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, భారత రోలర్ స్కేటింగ్ సమాఖ్య కార్యదర్శి నరేష్‌శర్మ, ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సీఈవో భగీరథ్, అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి థామస్‌చౌదరి, కోచ్ సింహాద్రి, ఏపీ ఆర్టిస్టిక్ స్కేటింగ్ చైర్మన్ ఆకుల పవన్‌కుమార్, ఎన్ఎస్ఎం స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి, అభినందనలు తెలిపారు.

## మంత్రి లోకేష్ అభినందనలు

స్కేటింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రధానమంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ 2025 అవార్డును అందుకున్న జెస్సీరాజ్‌కు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. అంకితభావం, పట్టుదలతో ఈ ప్రతిష్టాత్మకు అవార్డును జెస్సీరాజ్ కైవసం చేసుకున్నందుకు రాష్ట్రం తరఫున గర్వపడుతున్నానన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.. ఆమె చేస్తున్న కృషికి నిరంతరం మద్దతుగా నిలుస్తాం. జెస్సీరాజ్ మరిన్ని విజయాలను సాధించేందుకు అన్నివిధాల సహాయ, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

చైతన్యరథం

# ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి

- ఏపీని లూటీ చేసి అప్పులకుప్ప చేసి వెళ్లారు
- రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు
- చంద్రబాబు పాలనా దక్షత, విజన్‌తో అభివృద్ధి పరుగులు
- అడవిబూదుగూరు మహిళలతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి





కుప్పం (చైతన్యరథం): గత ప్రభుత్వ విధ్వంస పాలనతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కు వెళ్లిందని, రాష్ట్రాన్ని లూటీ చేసి అప్పులు మన నెత్తిన వేసి వెళ్లారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పం నియోజకవర్గంలో 2వ రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం అడవిబూదుగూరులో ఆమె పర్యటించి, మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబు ఎప్పుడూ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలా అనే ఆలోచిస్తుంటా రన్నారు. పేదరికం లేని సమాజం రావాలని, అందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటారు. చంద్రబాబు తన పాలనా సామర్థ్యం, విజన్‌తో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతారనే నమ్మకం ఉంది...గత ఐదేళ్ల రాక్షస పాలనలో పలువురు టీడీపీ కార్యకర్తలు ప్రాణాలు పోగొట్టుకున్నారు. పల్నాడులో చంద్రయ్యను అన్యాయంగా చంపేశారు. కార్యకర్తల త్యాగాలు వెలగట్టలేనివి. కష్టకాలంలోనూ చంద్రబాబుపైన నమ్మకం పెట్టుకుని ఆయన చెయ్యి వదలకుండా పనిచేశారు. కార్యకర్తలను ఆదుకుంటాం. వారి బాధ్యత మాదే. కుప్పం ప్రజలు చంద్రబాబుని 8 సార్లు గెలిపించారు. కుప్పం అభివృద్ధిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఒక్క కుప్పం మాత్రమే కాదు...ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయటమే ధ్యేయంగా సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని భువనేశ్వరి స్పష్టం చేశారు.





### మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యం

డ్వాక్రా ఏర్పాటుతో మహిళలు ఆర్థికంగా బలోపేతమయ్యారు. బ్యాంకు లావాదేవీలు స్వయంగా చేయగలుగుతున్నారు. మహిళల ఆర్థిక ప్రగతికి చేయూత అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం. మహిళా పారిశ్రామిక వేత్తల కోసం కుప్పం మండలంలో ఎలీప్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా మహిళలు ఉద్యోగాలు చేయడమే కాదు.. ఉపాధి పొంది మరో పదిమందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి చేరుకుంటారు. గత ఐదేళ్లలో కుప్పం నుంచి ఎంతోమంది ఉద్యోగాల కోసం, బతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లారు. ఇక ఆ పరిస్థితి ఉండదని హామీ ఇస్తున్నాను. ఇప్పటికే మహిళల కోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించి టైలరింగ్ సహా పలు రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని భువనేశ్వరి వివరించారు. అంతకుముందు అడవిబూదుగూరులోని జెడ్పీ స్కూల్ విద్యార్థులతో భువనేశ్వరి ముచ్చటించారు. పాఠశాల ఆవరణలో మొక్క నాటారు.

# చంద్రబాబు జీవితం ప్రజలకే అంకితం



- ఆయన ఆలోచనలన్నీ రాష్ట్రం గురించే
- అన్ని రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలుపుతారు
- కుప్పం మున్సిపాలిటీ పరిధి డీకే పల్లిలో మహిళలతో ముఖాముఖిలో భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): గత ప్రభుత్వ పాలనలో అన్నివర్గాల ప్రజలను వేధించి,అంతులేని దోపిడీకి పాల్పడటమే కాకుండా నిప్పులాంటి చంద్రబాబుకి అవినీతి మరక అంటించేందుకు అక్రమ కేసులు బనాయించి జైలుకు కూడా పంపిచారని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని డీకే పల్లిలో శుక్రవారం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో భువనేశ్వరి మాట్లాడుతూ... చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారని తెలిపారు. ఆయనకు ప్రజలే కుటుంబం. మేము ఎప్పుడూ ప్రజల సొమ్ము దోచుకునే ఆలోచన కూడా చేయలేదు. రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలు చేశారు. విధ్వంస పాలనతో సర్వనాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు చంద్రబాబు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు. ఆయన పాలనలో అభివృద్ధిలో ఏపీ దేశానికే ఆదర్శంగా నిలవడం ఖాయమని భువనేశ్వరి ఉద్ఘాటించారు.

### నిజం గెలవాలి యాత్రతో ప్రజలకు మరింత చేరువ

నేను నిజం గెలవాలి యాత్ర చేయాలనుకున్నప్పుడు కొందరు శ్రేయోభిలాషులు వద్దని వారించారు. మహిళ అని కూడా చూడకుండా ఇబ్బంది పెడతారని హితవు పలికారు.కానీ ముందుకు నడిచాను. మన తెలుగు దేశం కార్యకర్తలు నాకు అండగా నిలబడ్డారు. యాత్రలో నేను అన్ని వర్గాల ప్రజలకు స్వయంగా కలుసుకున్నాను. వారు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకున్నాను.గతపాలకులు యువత ను గంజాయికి బానిసలుచేసి వారి భవిష్యత్ నాశనం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతోంది. కుప్పం ప్రజలు, రాష్ట్ర ప్రజలకు నేను ఒకటే చెబుతున్నా. చంద్రబాబు ఏపీని ఖచ్చితంగా నెంబర్ వన్ స్టేట్ చేస్తారని భువనేశ్వరి ధీమా వ్యక్తం చేశారు.

అంతకుముందు నారా భువనేశ్వరికి మహిళలు పూలు, హారతులతో ఘన స్వాగతం పలికారు. వేదిక సమీపంలో ఉన్న ప్రసన్న అగ్ని మారెమ్మ దేవస్థానంలో భువనేశ్వరి ప్రత్యేక పూజలు చేశారు. ముఖాముఖి అనంతరం ప్రజలు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేయగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.









కుప్పంలోని ప్రత్యంగిరా ఆలయంలో సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అమ్మవారికి వెండి కిరీటం సమర్పించుకుంటామని భువనేశ్వరి మొక్కుకున్నారు. ఇప్పుడు అందరి సమక్షంలో మొక్కుని తీర్చుకున్నారు.

# గత పాలకుల దృష్టంతా దోపిడీ పైనే..

# ప్రజల జీవితాలతో చెలగాటమాడారు











- కక్షపూరితంగా కుప్పంలో అభివృద్ధి జాడ లేకుండా చేశారు
- కుప్పం సర్వతోముఖాభివృద్ధే మా ధ్యేయం
- దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం
- పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం
- డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు
- వానగుట్టపల్లిలో మహిళలతో ముఖాముఖిలో నారా భువనేశ్వరి

కుప్పం (చైతన్యరథం): గత ప్రభుత్వం వారి జేబులు నింపుకోవడానికి ప్రజల జీవితాలతో చెలగాటమాడిం దని, అభివృద్ధి అన్నమాట వినపడకుండా అరాచకం సృష్టించిందని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువ నేశ్వరి తప్పుబట్టారు. పేదరికం లేని సమాజం సీఎం చంద్రబాబు కల అని, ప్రజలంతా సంతోషంగా ఉండా లన్నదే ఆయన కోరిక అని చెప్పారు. 2వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా శుక్రవారం వానగుట్టపల్లి గ్రామంలో భువనేశ్వరి పర్యటించారు. అక్కడ జరుగు తున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలు పడుతున్న ఆర్థిక ఇబ్బందు లను ప్రత్యక్షంగా చూసిన చంద్రబాబు డబ్బు కోసం ఆడబిడ్డలు కష్టపడకూడదు, ఎవరిపైనా ఆధారపడ కూడదనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశా రని తెలిపారు. ఒకప్పుడు వందా,రెండు వందల కోసం తండ్రిపైనో, భర్తపైనో ఆధారపడిన మహిళలు నేడు నేరుగా బ్యాంకుకు వెళ్లి లక్షల రూపాయిల లావాదేవీలు నడుపుతున్నారంటే అందుకు చంద్రబాబు తెచ్చిన డ్వాక్రా సంఘాలే కారణం. నేను కోరుకునేది ఒకటే... మహిళలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలి. తాము సంపాదించిన డబ్బును ఖర్చు చేసుకునే హక్కు వారికి ఉంటుంది. మహిళలు ఆనందంగాఉంటే ఆ కుటుంబం కూడా సంతోషంగా ఉన్నట్లేనని భువనేశ్వరి అన్నారు.

## కుప్పం అభివృద్ధి మా ధ్యేయం

చంద్రబాబునాయుడు ఎప్పుడూ కుప్పం గురించే మాట్లాడుతూ ఉంటారు. నన్ను గెలిపించి ఇంతవాణ్ణి చేసిన కుప్పం ప్రజల రుణం తీర్చుకోలేను అంటుంటా రు. దురదృష్టవశాత్తు గత ఐదేళ్లూ కుప్పం నియోజక వర్గం అభివృద్ధికి దూరమైంది.మీరు చంద్రబాబుని గెలు పించుకుని ముఖ్యమంత్రిని చేశారు. రాబోయే ఐదేళ్లలో కుప్పం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలవబోతోం దని భువనేశ్వరి స్పష్టం చేశారు.

## మోడల్ మున్సిపాలిటీగా కుప్పం

కుప్పంను మోడల్ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలనే చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా 'కడా' అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అభి వృద్ధి పనులకు మొదటి విడతగా రూ.45కోట్ల రూపా యలను ప్రభుత్వం త్వరలో విడుదల చేయ నుంది. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డ్రైనేజీల నిర్మాణం కోసం రూ.110 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. త్వరలోనే ఈ పనులు ప్రారంభమవుతాయి.

నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రహదారుల నిర్మాణం, గ్రామీణులకు మెరుగైన వైద్యం అందించడంలో భాగం గా ఏరియా ఆస్పత్రుల మరమ్మతుల కోసం రూ. 1కోటి 40లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.కుప్పం మున్సిపాలిటీలో సుమారు వెయ్యి లైట్లు కొనుగోలు చేసి వీధి దీపాలను అమర్చారు. పేదల ఆకలి తీర్చేందుకు కుప్పంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు జరిగింది. వచ్చే ఏడాది జూలై నాటికి హంద్రీనీవా పూర్తయితే అందరికీ నీటి కష్టాలు తీరుతాయి. అలాగే కుప్పంలో ఎలీవ్ ఏర్పాటు కాబోతోంది. దీని వల్ల మహి ళలకు ఉపాధి లభిచడంతో పాటు వారే నలుగురికి ఉపాధి కల్పించే పరిస్థితులు వస్తాయని భువనేశ్వరి తెలిపారు.

## వానగుట్టపల్లి నుంచి ఇక వలసలు ఉండవు

ఈ గ్రామంలో 45 పొదుపు సంఘాలు ఉన్నాయని చెప్పగానే నాకు సంతోషం అనిపించింది. మీరు ఆర్థి కంగా బలోపేతం కావడానికి, స్వయం ఉపాధి పొందేం దుకు అన్నివిధాలా సహకరిస్తాం. ఇకపై ఈ గ్రామంలో వలసలు అనే మాట వినపడదు. ఇప్పటికే గ్రామంలో మూడు వాటర్ ట్యాంకులు, ఎన్టీఆర్ సుజల వాటర్ ప్లాంట్, బోర్ వెల్స్ వేయించాం. మీ అందరి సొంతింటి కల నెరవేరుస్తాం. కుప్పంలో మొత్తం 15,323 కొత్త ఇళ్లు నిర్మించబోతున్నాం. ప్రతి ఒక్కరి ఇళ్లపై ఉచితంగా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నట్టు ముఖ్య మంత్రి చంద్రబాబు చెప్పారు. అలాగే గుంతలులేని రహదారులు నిర్మించబోతున్నాం. యువత భవిష్యత్‌ను నాశనం చేసే గంజాయిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని భువనేశ్వరి చెప్పారు.

## సమస్యల పరిష్కారానికి హామీ

వానగుట్టపల్లి గ్రామస్థులు నారా భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మన కుప్పం-మన చంద్రన్న బల్లపై కూర్చోబెట్టారు. గత ఐదేళ్లుగా తాము ఎదుర్కొన్న ఇబ్బందులను, ప్రస్తుతం గ్రామంలో కావాల్సిన అభివృద్ధి పనుల గురించి భువ నేశ్వరికి వివరించారు. సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు.





# గిరిశిఖర గ్రామాల్లో రోడ్ల పండుగ

- పార్వతీపురం మన్యం జిల్లాలో రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ శంకుస్థాపన
- గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి
- మూడు దశల్లో ఏజెన్సీ ప్రాంతంలో రోడ్లను అభివృద్ధి చేస్తామని వెల్లడి
- మన్యం ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దుతామని హామీ
- రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టిన గత పాలకులు గిరిజన గ్రామాలకు రోడ్డు కూడా వేయలేదని విమర్శ




పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని గిరిజన గ్రామాల్లో రోడ్ల పండుగ మొదలయింది. గిరిశిఖర గ్రామాల్లో డోలీ మోతల కష్టాలకు ముగింపు పలుకుతూ పలు రోడ్ల నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేరుస్తూ గిరిజన గ్రామాల డోలీ కష్టాలు తీర్చే పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని గిరిజన గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి గిరిజన, మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణితో కలసి శుక్రవారం పవన్ శంకుస్థాపన చేశారు. సాలూరు నియోజకవర్గం, మక్కువ మండలం, పనసభద్ర గ్రామ పంచాయతీ పరిధిలోని బాగుజోల – సిరివర మధ్య మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 9.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను బాగుజోల వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణంతో సిరివర, చిన్న మండంగి, చిలక మండంగితో పాటు మరికొన్ని గిరిశిఖర గ్రామాల వాసులకు డోలీ కష్టాలు తీరనున్నాయి.

ఇదే ప్రాంతంలో పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలోని మరో 19 గిరిజన గ్రామాల్లో 16 బీటీ రోడ్ల నిర్మాణ పనులకు సంబంధించిన శిలా ఫలకాన్ని పవన్ కళ్యాణ్ ఆవిష్కరించారు. ఉపాధి హామీ పథకం కింద రూ. 20.11 కోట్ల అంచనా వ్యయంతో వీటిని నిర్మించనున్నారు. వీటితోపాటు మొత్తం రూ. 36.71 కోట్ల అంచనా వ్యయంతో 39.32 కిలోమీటర్ల మేర 19 నూతన రోడ్లు నిర్మించనున్నారు. ఈ రోడ్ల నిర్మాణంతో 55 గిరిజన గ్రామాల్లో నివశిస్తున్న సుమారు 3,782 మంది గిరిజనులు డోలీ మోత కష్టాల నుంచి విముక్తి పొందనున్నారు.

## గిరిజనం కష్టాలపై గత పాలకుల నిర్లక్ష్యం

ఈ కార్యక్రమాల్లో పవన్ మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో గిరిజన అభివృదిపై దృష్టి పెట్టింది లేదని ధ్వజమెత్తారు. రుషికొండ ప్యాలస్‌ను రూ. 500 కోట్లతో నిర్మించడం, వెనకబడిన జిల్లాలకు చెందాల్సిన నిధులను పక్కదారి పట్టించడం తప్పితే ఇక్కడ అభివృద్ధిని గత పాలకులు పూర్తిగా విస్మరించారు. ప్రజలు ఎంతో బాధ్యతగా మార్పు కోసం సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని, వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో రెండు నెలలకు ఒకసారి కచ్చితంగా పర్యటించి క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్యలు తెలుసుకుంటానని స్పష్టం చేశారు. గిరిజన గ్రామాలకు కనీసం రోడ్డు సౌకర్యం కూడా కల్పించలేదు. రాష్ట్ర విభజన చట్టంలో వెనుకబడిన గ్రామాలకు సంబంధించి తీసుకొచ్చిన రూ. 690 కోట్లు ఎక్కడికి వెళ్లాయో తెలియదు. ఏనాడు గిరిజన ప్రాంతాల్లో ఒక్కసారి కూడా గత పాలకులు సందర్శించనే లేదని పవన్ విమర్శించారు.

## పర్యాటక అభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి

ప్రకృతి రమణీయత ఉట్టిపడే ఇలాంటి ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే యువతకు ఉపాధి దొరకుతుంది. పర్యాటకులు, ప్రకృతిపై అధ్యయనం చేసేవారు ఇటుగా వస్తే గిరిజనుల జీవన శైలి మెరుగవుతుంది. టూరిజం ద్వారా జీవన స్థితిగతులు మెరుగవుతాయి. ఇంత అద్భుతమైన ప్రదేశాన్ని జీవనోపాధి కేంద్రంగా తయారు చేస్తాం. దీనిపై ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో పకడ్బందీగా ముందుకు వెళతాం. ఇక్కడి వనరులు, వ్యవసాయ ఫలాలు స్థానికులకు దక్కేలా ప్రయత్నిస్తామని పవన్ హామీ ఇచ్చారు.

## రోడ్ల నాణ్యతపై యువత దృష్టి పెట్టాలి

అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం. ప్రజా ఖజానా నుంచి ఖర్చు పెట్టే ప్రతి రూపాయలు సద్వినియోగం అవ్వాలి. వేస్తున్న రోడ్లు, కడుతున్న భవనాలు ఏదైనా సరే నాణ్యత లోపాలతో ఉంటే కచ్చితంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలి.ప్రస్తుతం వేస్తున్న రోడ్ల నాణ్యత విషయంలో యువత పరిశీలన అవసరం.వారు నిరంతరం అభివృద్ధిపై దృష్టి సారిస్తూ పనుల నాణ్యత విషయంలో దృష్టి పెట్టాలి. అందరం కలసి సమష్టిగా మార్పు కోసం ప్రయత్నిద్దామని పవన్ పిలుపు ఇచ్చారు.

## వెంటనే ఆమోదించిన సీఎం చంద్రబాబు

ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం విషయంలో చర్చించాం. వెంటనే ఆయన ఆమోదించి, రోడ్ల నిర్మాణానికి అంగీకరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తుంది. మూడు విడతల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో రోడ్లువేసేలా ముందుకువెళ్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ వెల్లడించారు.



## గిరిజన గ్రామాల్లో స్థితిగతులపై ఎగ్జిబిషన్

అంతకు ముందు బాగుజోల వద్ద గిరిజన గ్రామాల్లో స్థితిగతులు, ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనుల అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, ఆ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు,రహదారుల నిర్మాణం, తదితర అంశాలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను పవన్ కళ్యాణ్ తిలకించారు. సంబంధిత అధికారులను అడిగి ఫోటోల్లోని అంశాలకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ, తోయక జగదీశ్వరి, లోకం మాధవి, మాజీ మంత్రి, జనసేన పార్టీ పీఏసీ మెంబర్ పడాల అరుణ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జోరు వానలో పవన్ పర్యటన

జోరు వానలోనూ పార్వతీపురం మన్యం జిల్లాలోని గిరిజన ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సాగింది. గిరిజన గ్రామాల్లో పవన్ కళ్యాణ్ కాలి నడకన పర్యటిస్తూ అక్కడ స్థితిగతులను స్వయంగా తెలుసుకున్నారు. గిరిజన గ్రామాల్లో అంతర్గత రహదారులను పరిశీలించి, వాటిని బాగు చేసేందుకు అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. మక్కువ మండలం,కవిరిపల్లి గ్రామం ప్రారంభం నుంచి చివర వరకు నడిచారు. చీపురువలస సమీపంలోని వెంగళ రాయసాగర్ వ్యూ పాయింట్ వద్ద ఆగి ప్రకృతి అందాలను తిలకించారు. కొండలు జలపాతాలను స్వయంగా మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయాలని, సిద్దవటంతోపాటు ఇక్కడ అడ్వంచర్ టూరిజం అభివృద్ధి చేయాలని.. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సంబంధిత శాఖకు అందజేయాలని అధికారులకి సూచించారు.

శంబర గ్రామంలో శ్రీపోలమాంబ ఆలయం వద్ద పనికి ఆహార పథకంనిధులతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్డును పరిశీలించి, నాణ్యత, నిర్మాణ వ్యయం, తదితర అంశాలను తెలుసుకున్నారు. కొత్త రోడ్డును తన మొబైల్‌లో వీడియో తీశారు.





# బాధితులకు సత్వర న్యాయమే లక్ష్యం

- మంత్రులు అనిత, ఫరూక్ స్పష్టీకరణ
- వివిధ కోర్టుల్లో కేసుల పురోగతిపై సమీక్ష
- న్యాయవ్యవస్థను మరింత పటిష్టం చేస్తాం
- పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
- పోలీస్, న్యాయశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి



అమరావతి (చైతన్యరథం): గత ప్రభుత్వ అరాచక పాలనలో బాధితులుగా మారిన సామాన్య ప్రజలకు వేగంగా న్యాయం జరిపించి, ఉపశమనం కలిగిస్తామని హెూంమంత్రి వంగలపూడి అనిత, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల కోర్టు కేసుల పరిష్కారంపై న్యాయశాఖ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు మంత్రులు సూచించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరుపై ముఖ్య అధికారులతో మంత్రులు సమీక్షించారు. పోలీసులు, జైళ్లు, న్యాయవ్యవస్థలు సమర్థంగా పనిచేసేందుకు కావలసిన ఏర్పాట్లకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. తద్వారా పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. స్పెషల్ కోర్టులు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఏసీబీ కోర్టులు, పోస్కో కోర్టులు, మహిళలకు సత్వర న్యాయమందించే న్యాయ వ్యవస్థలను మరింత పటిష్టం చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పోలీసు, జైళ్లు, న్యాయ వ్యవస్థల్లోని ఖాళీలను భర్తీ చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో కక్షలు, భూ ఆక్రమణలు, ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధించిన అరాచకాల బారిన పడి న్యాయం కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కూటమి ప్రభుత్వం భరోసా కలిగిస్తుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలో న్యాయం పొందే హక్కు అందరికీ సమానంగా ఉంటుందన్నారు. ఆ హక్కును వినియోగించుకునే ఏర్పాట్లు చేస్తామన్నారు. బాధితులకు తక్కువ వ్యయంతో సమర్థంగా, సులువుగా, వేగంగా న్యాయం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కేసుల తీవ్రతను బట్టి, ఏ ఉద్దేశ్యంతో ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టులు పనిచేస్తున్నాయో అందుకు అనుగుణంగా ఆయా కోర్టుల్లోని కేసులు ఎక్కువ కాలం కొనసాగకుండా వీలైనంత త్వరగా పరిష్కారం అయ్యేటట్లుగా సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. అవసరమైతే రాష్ట్ర సర్వోన్నత న్యాయ స్థానం దృష్టికి తీసుకువెళ్లి, అక్కడి నుంచి వచ్చే ఆదేశాల మేరకు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.. ముఖ్యంగా సంచలన కేసుల్లో బాధిత కుటుంబాలకు సత్వర న్యాయ పరిష్కారానికి ప్రత్యేక కోర్టులు మరింత వేగంగా పనిచేయాలని సూచించారు. సమీక్ష సమావేశంలో న్యాయ, హెూం శాఖల కార్యదర్శులు, ముఖ్యమైన అధికారులు పాల్గొన్నారు.

### వర్షాల నేపథ్యంలో అప్రమత్తం..

అల్పపీడనం నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తో హెూంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. శనివారం ఉత్తరాంధ్రలో వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ఆయా జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. దక్షిణ కోస్తా, రాయలసీమలో కూడా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉండడంతో విపత్తు నిర్వహణ సంస్థ ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపి ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

## కార్మికుల భద్రత, సంక్షేమానికి పెద్దపీట



- పరిశ్రమల తనిఖీల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- అవినీతి అధికారుల జాబితా బయటకు తీయండి
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

అమరావతి(చైతన్యరథం): కర్మాగారాల్లో భద్రతా చర్యలతో పాటు కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, వైద్య బీమా సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో శుక్రవారం ఫ్యాక్టరీస్, బాయిలర్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సదరు శాఖల్లో ఒకే చోట ఏళ్ల తరబడి పనిచేస్తున్న అధికారులతో పాటు అవినీతి ఆరోపణలు ఎదుర్కొం టున్న అధికారులను గుర్తించి జాబితా తయారు చేయాలని ఆదేశించారు. వారిని వీలైనంత త్వరగా బదిలీ చేసే చర్యలు తీసుకుంటామని వివరించారు. రాష్ట్రా నికి కర్మాగారాల యాజమాన్యాలు, కార్మికులు రెండు కళ్లుగా అభివర్ధిస్తూ ఫ్యాక్టరీలలో భద్రత సరిగ్గా అమలు అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఇకపై ప్రతి మూడునెలలకోసారి సమీక్ష నిర్వహించి తనిఖీలలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారు లపై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సమీక్షలో డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్ట రీస్ డి.చంద్రశేఖరవర్మ, డైరెక్టర్ ఆఫ్ బాయిలర్స్, ఉమామహేశ్వరావు, జిల్లా, రీజినల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రాలతో నిర్మలా సీతారామన్ సంప్రదింపులు

- కేంద్ర బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు
- సమావేశానికి హాజరైన పయ్యావుల కేశవ్
- రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి




రాజస్థాన్: కేంద్ర ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సంప్రదింపులు జరుపుతున్నారు. శుక్రవారం రాజస్థాన్‌లో జరిగిన సమావేశానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ హాజర య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక అవసరాలు, ప్రాధాన్యతా రంగాలకు అవసరమైన నిధుల అంశంపై పయ్యావుల వివరించారు. నదుల అనుసంధానం, పూర్వోదయా వంటి స్కీమ్‌ల కేటాయింపుల్లో ఏపీకి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రెండు వేల టీఎంసీల నీరు సముద్రం పాలవుతోందని తెలిపారు. సీఎం చంద్రబాబు పట్టిసీమతో కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం చేపట్టారు..ఇప్పుడు కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం చేయాల్సి ఉందని వివరించారు. నదుల అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీరు అందుతుందని తెలిపారు. దేశంలోనే అతి తక్కువ వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా రాయలసీమలోనే ఉందని వివరించారు. జైసల్మేర్ కంటే అనంతపురంలోనే వర్షపాతం తక్కువగా ఉందని చెప్పారు. కేంద్రం కూడా నదుల అనుసంధానంపై దృష్టి పెట్టిన నేపథ్యంలో ఏపీలో నదుల అనుసంధానికి నిధులు కేటాయించాలని, పూర్వోద యా స్కీంలో భాగంగా ఈఏపీ ప్రాజెక్టుల ద్వారా ఏపీకి రాయితీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశా రు. మౌలిక సదుపాయాలు, పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మెట్రో రైలు వంటి ప్రాజెక్టులకు నిధులను ఈఏపీ ప్రాజెక్టులతో అనుసంధానించాలని కోరారు. 90 : 10 పద్ధతిన పూర్వో దయా స్కీం నిధులను ఇవ్వాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూని వర్సిటీ, ఏవియేషన్ యూనివర్సిటీ, సంప్రదాయేతర ఇంధన వనరులపై ప్రత్యేక యూనివ ర్సిటీ ఏర్పాటుకు రూ.100 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు విభజన చట్టం మేరకు ఆర్థిక సాయం, ఏపీలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఐదు టెక్స్‌టైల్ క్లస్టర్ల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని కోరారు.

## పూణేలో స్వచ్ఛాంధ్ర చైర్మన్ పట్టాభి పర్యటన

- పారిశుధ్య నిర్వహణ విధానం పరిశీలన
- రాష్ట్రంలో అమలు చేసేందుకు కార్యాచరణ

పూణే: దేశంలోని ప్రముఖ రాష్ట్రాలలో పరిశుభ్రంగా ఉన్న నగరాలలో పారిశుధ్య నిర్వహణ ఎలా జరుగుతుందో అనే విషయంపై అవగాహన పెంచుకుని అక్కడ అవలం భిస్తున్న విధానాలను రాష్ట్రంలో కూడా తీసుకురావాలనే ముఖ్య ఉద్దేశంతో కార్యాచరణ రూపొందిస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. శుక్రవారం ఆయన పర్యటన పూణే నగరంలో కొనసాగింది. అక్కడ ర్యాగ్ పికర్స్ (చెత్త ఏరుకునే వారు)గా ఉన్న 8 వేల మంది(ఎక్కువ శాతం మహిళలు) కలిపి ఒక కోపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసుకుని దానికి "స్వచ్ కోపరేటివ్ సొసైటీ" అని పేరు పెట్టుకుని ఇంటింటికి తిరిగి తడి చెత్త, పొడి చెత్తను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. దానిని వేరు చేసి ట్రాన్స్‌ఫర్ స్టేషన్స్‌కు తరలించి అక్కడి నుంచి ప్రాసెసింగ్ యూనిట్స్‌కు పంపిం చడం ఒక ప్రక్రియగా సాగుతుంది. అయితే ఇందులో పొడి చెత్త ద్వారా వచ్చిన ప్లాస్టిక్ కవర్స్, వాటర్ బాటిల్స్, పెట్ బాటిల్స్ తదితర రీ సైకిలబుల్ వ్యర్థాలను స్వచ్ కోపరేటివ్ సొసైటీ ద్వారా అమ్ముకుని నెలకు రూ.25 వేలకు పైగా ఆర్జిస్తున్నారని తెలిపారు. ర్యాగ్ పికర్స్ స్వచ్ కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా ఉన్న విద్యావతి బృందం దగ్గరుండి మరీ తడి చెత్త, పొడి చెత్తను సేకరించే విధానాన్ని తమ బృందానికి చూపించడం, అలాగే దాని ద్వారా వచ్చే కోపరేటివ్ సభ్యులకు వచ్చే ఆదాయ మార్గాల గురించి వివరించడం జరిగిందని చెప్పారు. ఇలా కొత్తగా అవలంభిస్తున్న ఈ కార్యక్రమానికి పూణేలో ఉన్న ఎన్జీ వోలు కూడా సహకారం అందిస్తున్నాయని వివరించారు. అదేవిధంగా పూణే నగరంలో నిర్వహిస్తున్న బయో మైనింగ్, మెటీరియల్ రికవరీ తదితర ప్రక్రియలను పట్టాభి పరిశీ లించారు.



# భూ కబ్జాకు రెవెన్యూ, పోలీసు అధికారుల అండ





- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదు
- విచారణ జరిపించి న్యాయం చేయాలని వేడుకోలు
- అర్జీలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు, మంత్రి సవిత

మంగళగిరి(చైతన్యరథం): తాము గతంలో కొన్న భూమిని కబ్జా చేసేందుకు ప్రభుత్వ ఉపాధ్యాయుడు కనకంటి ప్రభాకర్‌రెడ్డి యత్నిస్తున్నాడని అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన మల్లిఖార్జునరాజు, షేక్ ఇబ్రహీం ఆవేదన వ్యక్తం చేశారు. అతనికి రెవెన్యూ అధికారులు, పోలీసులు సహకరిస్తూ తమనే బెదిరిస్తున్నారని శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. దీనిపై ఉన్నతాధి కారు లు విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి సవిత, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, గొట్టిముక్కుల రఘురామరాజు, మన్నవ మోహనకృష్ణ అర్జీలు స్వీకరించారు. అధికారులతో మాట్లాడి వెంటనే అర్జీదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేశారు.

– విశ్వబ్రాహ్మణ స్వర్ణకార ఆల్ బ్యాంక్ గోల్డ్ అప్రైజర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పిం చేలా కేవలం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార వృత్తి కలిగిన వారిని మాత్రమే బ్యాంకులలో గోల్డ్ అప్రైజర్స్‌గా తీసుకోవాలని ఆ సంఘ సభ్యులు విజ్ఞప్తి చేశారు. అలాగే అన్ని దేవాలయా ల్లోని ఆలయ ట్రస్టు బోర్డుల్లో తమకు పదవులు ఇచ్చి ప్రాధాన్యం కల్పించాలని రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం సభ్యులు వినతిపత్రం అందజేశారు.

– తాము గుంటూరు ఐపీడీ కాలనీలో ఉంటున్న వెంకటేశ్వరరెడ్డి వద్ద ఇల్లు కొను గోలు చేసి డబ్బులు ఇచ్చిన తరువాత ఇంటిని ఖాళీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నా దని నగరానికి చెందిన తిరువీధి నాగేశ్వరరావు వాపోయారు.

– పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో తన భర్తకు రావాల్సిన భూములను తన చిన్నమామ కుమారులు తప్పుడు డాక్యుమెంట్లతో పేర్లు మార్చి కొట్టేశారని ఓ వివాహిత ఫిర్యాదు చేసింది. దీనిపై కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగినా పట్టించుకోవడంలేదని.. తప్పుడు డాక్యుమెంట్లపై విచారించి వాటిని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని వేడుకుంది.

– కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామ పరిధిలో ఉన్న పట్టా భూమిని నిషేధిత జాబితా పరిధిలో చేర్చారని బాధితుడు ఫిర్యాదు చేశారు. తమ సమస్య ను పరిష్కరించాలని అనేకసార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించు కోలేదని.. దయ చేసి తమ భూ సమస్యను పరిష్కరించాలని కోరారు.

– రాష్ట్రంలోని వెనుకబడిన వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి సాయం చేయాలని ఆ సంఘ నాయకులు వినతి పత్రం అందజేశారు.

– తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటిన ఖాళీ చేయమని తమపై దౌర్జన్యం చేస్తూ కొడుతున్నా రని విజయవాడకు చెందిన రాయన చాముండేశ్వరి నేతల ముందు వాపోయింది. అన్యాయంగా తనపై దాడి చేసిన సరోజిని, ఆమె కొడుకు మనోజ్‌లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసింది.






# రైతన్నకు అండగా కూటమి ప్రభుత్వం

- 21,43,575 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 48 గంటల్లోనే అన్నదాత ఖాతాల్లోకి నగదు జమ
- మార్క్‌ఫెడ్ ద్వారా ధాన్యం సేకరణకు రూ.1000 కోట్లు
- వరద ప్రభావిత జిల్లాల్లో రుణాల రీ షెడ్యూల్‌కు చర్యలు
- జగన్‌రెడ్డి పాలనలో పూర్తిగా దగా పడ్డ కర్షకులు
- వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి

అమరావతి(చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో దగా పడ్డ రైతుకు అండగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. తడిచిన, రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జగన్‌రెడ్డి ఉత్తుత్తి కబుర్లు చెప్పి రైతులకు తీవ్ర అన్యాయం చేశాడని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి హయాంలో సకాలంలో ధాన్యం అమ్ముకోలేక, అమ్మిన ధాన్యానికి ఆరునెలలు గడిచినా డబ్బులు రాక నానా ఇబ్బందులు పడ్డారని మండిపడ్డారు. రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు అందక చెప్పులరిగేలా తిరుగుతుంటే ఫేక్ అకౌంట్లు సృష్టించి వారికి దక్కాల్సిన సొమ్మును కాజేసి రైతును నిలువునా దగా చేసింది వైసీపీ ప్రభుత్వమేనని తెలిపారు. రవాణా, హమాలీ ఖర్చులు పెట్టుకుని వాహనంలోకి బస్తాలెక్కించి మిల్లులకు పంపిస్తే ఎదురు సొమ్ము చెల్లించాల్సిన దుస్థితి వైసీపీ పాలనలో పట్టిందని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఐదేళ్లలో రైతులకు 43 లక్షల టన్నుల ధాన్యంపై రూ.2,580 కోట్లు, తేమ పేరుతో రూ.వెయ్యి కోట్లు, బియ్యం కుంభకోణం రూ.7 వేల కోట్లు ఇలా మొత్తం రూ.51,080 కోట్లు నష్టం చేశారని మండిపడ్డారు.



### వైసీపీ హయాంలో తగ్గిన సాగు విస్తీర్ణం

ఆర్‌బీఐ లెక్కల ప్రకారం 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంతో పోల్చితే వైసీపీ హయాంలో సాగు విస్తీర్ణం భారీగా తగ్గింది..టీడీపీ హయాంలో బియ్యం ఉత్పత్తి 18.14 శాతానికి పెరగ్గా వైసీపీ హయాంలో 10.84 శాతానికి తగ్గడమే దీనికి నిదర్శన మన్నారు. టీడీపీ పాలనలో 2018-19లో రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి (వరి ధాన్యం ద్వారా) 82.35 లక్షల టన్నులు కాగా, 2023-24లో వైసీపీ హయాంలో 73.42 లక్షల టన్నులు మాత్రమే ఉందన్నారు. అంటే సుమారు 9 లక్షల టన్నుల ఉత్పత్తి తగ్గిందని తెలిపారు. వైసీపీ పాలనలో ఆహార, పప్పుధాన్యాలు, నూనెపంటల సాగు, ఉత్పత్తి గణనీయంగా తగ్గినట్లు ఆర్‌బీఐ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని వెల్లడించారు. ఇదే కాలంలో సాగుకు వినియోగించే భూమి కూడా 13.52 లక్షల ఎకరాలు తగ్గిందని ఆర్‌బీఐ లెక్కలు చెప్పడం జగన్‌రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు.

### 48 గంటల్లోనే ధాన్యం సొమ్ము చెల్లిస్తున్నాం

ధాన్యం సేకరణలో వైసీపీ ప్రభుత్వంలో పడిన పాట్లు ఏ ఒక్క రైతు పడకూడదని కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించింది. ధాన్యం అమ్ముకోవడానికి రైతులకు ఇబ్బందులు పడకుండా వాట్సప్ సేవలు ప్రారంభించింది. ధాన్యం అమ్మిన 48 గంట ల్లోపే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం. రైతులు పంపిన ధాన్యాన్ని రైస్ మిల్లులో దిగుమతి చేసి రసీదు జనరేట్ అవ్వగానే చెల్లింపులు జరుగుతున్నాయి. నేటికీ 3,26, 036 మంది రైతుల వద్ద నుంచి 21,43,575 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మొత్తం రూ.4,935 కోట్లు కూటమి ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ చేసింది. జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఇదే సమయానికి ధాన్యం కొనుగోళ్లు 8 లక్షల మెట్రిక్ టన్నులు దాటకపోవడం రైతుల పట్ల జగన్‌రెడ్డికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుంది. తన హయాంలో రైతుల వెతలు పట్టించుకోని జగన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరం కాక మరేంటని ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ రైతులకు మేలు జరిగేలా బడ్జెట్లో 43 వేల కోట్లను కేటాయించిందని, ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా రూ.1000 కోట్లు రుణానికి, వరద ప్రభావిత జిల్లాల్లో రైతుల రుణాలను రీషెడ్యూల్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

చైతన్యరథం

# రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి చర్యలు చేపట్టండి

- అంతర్జాతీయ ప్రమాణాలతో సౌకర్యాలు కల్పించండి
- ప్రతిపాదిత క్రీడారంగ ప్రాజెక్టులు మంజూరు చేయండి
- జాతీయ, ఖేలో ఇండియా పోటీల నిర్వహణ అప్పగించాలి
- విమానయాన సిబ్బందికి లైఫ్ సేవింగ్ కోర్సు నిర్వహించాలి
- విశాఖలో వాటర్ స్పోర్ట్స్ నిర్వహణ, కయాకింగ్ శిక్షణ కేంద్రం
- కేంద్రమంత్రులకు శాప్ చైర్మన్ రవినాయుడు, ఎంపీల వినతి





విజయవాడ(చైతన్యరథం): అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో రాష్ట్రంలో క్రీడా సౌక ర్యాలు నెలకొల్పాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు శుక్రవారం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి మన్సుక్ మాండవ్యను కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అమలాపురం ఎంపీ హరీష్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్ప లనాయుడుతో కలిసి కేంద్రమంత్రిని కలిసి రాష్ట్రంలో క్రీడారంగానికి మంజూరు చేయా ల్సిన ప్రాజెక్టులపై చర్చించారు. రూ.237 కోట్లతో ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించిన 24 స్పోర్ట్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులను ఖేలో ఇండియా ద్వారా మంజూరు చేయాలని విన్నవించా రు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు గతంలో ప్రతిపాదించిన రెండు నేషనల్ ఎక్స లెన్సీ సెంటర్లను కాకినాడ, గుంటూరు పట్టణాలకు మంజూరు చేయాలని కోరారు. కాకినాడలో హాకీ, షూటింగ్, గుంటూరు ఏఎన్‌యూలో అథ్లెటిక్స్ ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీకి మంజూరు చేసిన 26 డిస్ట్రిక్ట్ లెవల్ ఖేలో ఇండియా సెంటర్లతో పాటు అదనంగా మరో 26 ఖేలో ఇండియా డిస్ట్రిక్ట్ లెవల్ సెంటర్లను మంజూరు చేయాలని కోరారు. అలాగే తిరుపతిలోని ఖేలో ఇండియా రెసిడెన్సియల్ సెంటర్‌లో అథ్లెటిక్స్, రెజ్లింగ్ విభాగాలకు సంబంధించిన సెంటర్లను ఏర్పాటు చేయాలని, కోవిడ్‌కు ముందు నిలిపివేసిన క్రీడాకారుల రైల్వే రాయితీలను పునఃప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ క్రీడలు, ఖేలో ఇండియా పోటీల నిర్వహ ణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వాటి నిర్వహణను ఏపీకి కేటాయించాల్సిందిగా కోరారు. దీనిపై కేంద్రమంత్రి మాండవ్య కూడా సానుకూలంగా స్పందించారని శాప్ చైర్మన్ వెల్లడించారు.

### లైఫ్ సేవింగ్ కోర్సు ఏర్పాటు చేయాలి

అనంతరం అమలాపురం ఎంపీ హరీష్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు, కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, లైఫ్ సేవింగ్ స్పోర్ట్స్ కమిషన్ చైర్మన్ ప్రదీప్ నాయుడుతో కలిసి కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మో హన్‌నాయుడును శాప్ చైర్మన్ కలిశారు. క్రీడారంగ అంశాలపై కేంద్రమంత్రితో చర్చిం చారు. ఏపీ నూతన స్పోర్ట్స్ పాలసీలో భాగంగా రాష్ట్రంలో క్రీడావసతుల ఏర్పాటుకు 10 శాతం సీఎస్ఆర్ నిధులను సమకూర్చేందుకు సహకరించాలని కోరారు. క్రీడా వసతులు, సదుపాయాలు, స్పోర్ట్స్ అకాడమీల ఏర్పాటుకు సీఎస్ఆర్ నిధులు ఉపయోగపడతాయని వివరించారు. ఎయిర్‌లైన్ ఆపరేటింగ్ కంపెనీల నుంచి స్పోర్ట్స్ పాలసీకి సీఎస్ఆర్ నిధు లు కేటాయించాలని విన్నవించారు. ఎయిర్ హెూస్టెస్, ఎయిర్ గ్రౌండ్ సిబ్బందికి లైఫ్ సేవింగ్‌పై రాష్ట్రీయ లైఫ్ సేవింగ్ సొసైటీ(ఇండియా) ద్వారా రాష్ట్రంలో లైఫ్ సేవింగ్ కోర్సు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రామ్మోహన్‌నాయుడు సానుకూలంగా స్పందించి హామీ ఇవ్వడంపై రవినాయుడు హర్షం వ్యక్తం చేశారు.

### వాటర్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించాలి

వాటర్స్ గేమ్స్ నిర్వహణకు విశాఖపట్టణం అనుకూలంగా ఉంటుందని, వాటర్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించాలని రవినాయుడు కోరారు. ఢిల్లీ పర్యటన సందర్భంగా స్పోర్ట్స్ సర్వీసెస్ కంట్రోల్ బోర్డు సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ కమోడర్ వరుణ్‌సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కెనాయింగ్ అండ్ కయాకింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, దానికి కావాల్సిన నీటి వనరులను గుర్తించా మని వివరించారు. త్వరలోనే దీనిపై చర్చిద్దామని, అలాగే ఎన్‌సీసీ నుంచి పూర్తి సహకా రం అందిస్తామని వరుణ్‌సింగ్ తెలిపారు. అనంతరం ఈఈపీసీ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ దీపక్ ఠాకూర్‌ను కలిసి రాష్ట్రానికి సీఎస్ఆర్ ఫండ్స్‌ను కేటాయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు.

### లోక్‌సభ స్పీకర్‌ను కలిసిన రవినాయుడు

తర్వాత పార్లమెంటు హాలులోని స్పీకర్ కార్యాలయంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడుతో పాటు రవినాయుడు మర్యాద పూర్వ కంగా కలిశారు. ఏపీలో అమలు చేస్తున్న క్రీడాపాలసీ గురించి వివరించారు.








## వైసీపీకి విశాఖ డెయిరీ చైర్మన్ రాజీనామా

- 10 మంది డైరెక్టర్లు కూడా...

విశాఖపట్నం: వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్ తో పాటు పది మంది డైరెక్టర్లు వైసీపీకి రాజీనామా చేశారు. ఆనంద్ తన రాజీనామా లేఖను వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు పంపారు. గత కొన్ని



రోజులుగా పార్టీ కార్యకలాపాలకు ఆయన దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేసిన వారిలో విశాఖ డెయిరీ డైరెక్టర్లు శరగడం వరాహ వెంకట శంకర్రావు, పిల్లా రమా కుమారి, శీరంరెడ్డి సూర్యనారాయణ, కోళ్ల కాటమయ్య, దాడి పవన్ కుమార్, ఆరంగి రమణబాబు, చిటికెల రాజకుమారి, రెడ్డి రామకృష్ణ, సుందరపు ఈశ్వర్, పరదేశి గంగాధర్ ఉన్నారు. వీరంతా వైసీపీ కేంద్ర కార్యాలయానికి తమ రాజీనామా లేఖలను పంపించారు.

## పాలనకు సాంకేతికత జోడింపుతో సత్వర సేవలు

- ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి
- ఏపీటీఎస్ ద్వారా మరింత ఆదాయం పెంచాలి
- రానున్నది ఏఐ యుగం..సైబర్ దాడులే సవాల్
- సంస్థ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ

విజయవాడ(చైతన్యరథం): సాంకేతికతను ఉపయోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించా లని, శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. నగరంలోని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో శుక్రవారం విభాగాధి పతులు, అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించా రు. రాబోయే రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. ప్రభుత్వ విభాగాలకు, ప్రభుత్వ కార్యాల యాలకు ఏపీటీఎస్ ద్వారా అందిస్తున్న సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ ప్రొక్యూర్ మెంట్స్ ఇంకా విస్తృతం చేసి మరింత ఆదాయం పెంచాలని సూచించారు. పరి పాలనలో సాంకేతికతను జోడించి ప్రజలకు ఏ విధంగా సత్వర సేవలు అందించగలమో అధ్యయ నం చేయాలని ఆదేశించారు. టెక్నాలజీతో ఎన్ని లాభాలున్నాయో అన్ని నష్టాలు కూడా ఉన్నాయి.. టెక్నాలజీకి సైబర్ దాడులు పెద్ద సవాలుగా అభి వర్ణించారు. దానిని కట్టడి చేసేందుకే సైబర్ సెక్యూ రిటీ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని చెబుతూ దానిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందన్న ఆయన రాబోయేది ఏఐ యుగమని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. మానవ అవసరాలను తగ్గించి అన్ని పనులు యంత్రా లే చక్కబెట్టడం ఏఐ ప్రత్యేకత అని, యంత్రాలే మనుషుల ఆలోచనలకు అనుగుణంగా పనులు చేయడం, నిర్ణయాలు తీసుకోవడం వంటివి ఏఐ టెక్నాలజీతోనే సాధ్యమవుతుం దన్నారు. ప్రతిఒక్కరూ నూతన ఆవిష్కరణలపై దృష్టిసారించాలని సూచించారు.

ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తారని..వారి సూచనలు తీసుకుంటూ ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పరి పాలనకు సాంకేతికతను జోడించిందని, అందుకు అనుగుణంగా ప్రతిఒక్క రూ పనిచేయాలని సూచించా రు. అంతిమంగా ప్రజల అవసరాలకు తగ్గట్టుగా అందుబా టులో ఉన్న వనరులను ఉపయోగించి పౌరసేవలు అందించాలని సూచించారు.



# క్రైస్తవుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం







- అన్ని రకాలుగా వారికి మంచి చేశారు
- ఐదేళ్లూ జగన్‌రెడ్డి వారికి చేసింది శూన్యం
- సెమీక్రిస్మస్ వేడుకల్లో టీడీపీ నాయకులు
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో సంబరాలు

[illegible]









## విద్యార్థుల బంగారు భవితకు బాసటగా

# యువసారథి "లోకేష్"



[illegible]

### విద్యారంగ విధ్వంసకుడు.. జగన్మోహనుడు

[illegible]

### నూరుశాతం అక్షరాస్యత లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్-2047

[illegible]

### నిరుద్యోగాన్ని తగ్గించే దిశగా ప్రణాళిక

[illegible]

### ప్రపంచ స్థాయి విద్యా సంస్థల ఏర్పాటు

[illegible]

### విద్యలో నమోదు శాతం పెంపు

[illegible]

### విద్యా రంగంలో స్వర్ణయుగం

[illegible]

- స్వరూప
అనలిస్ట్

# భూ వివాదాల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- గత ప్రభుత్వ తప్పిదంతో లక్షకు పైగా ఫిర్యాదులు
- ఎటువంటి తప్పులకు తావు లేకుండా రీ సర్వే చేస్తాం
- ఈడుపుగల్లు సదస్సులో మంత్రి అనగాని సత్యప్రసాద్


[illegible]



# జనం సొమ్ముతో జగన్ జల్సాలు

## జగన్ రెడ్డి కాదు జల్సారెడ్డి - ప్రజల రక్తం పీల్చిన జలగరెడ్డి

[illegible]



హెలిపాడ్ నిర్మాణం కోసం ఏకంగా రూ.8.6 కోట్లు [illegible]

### హెలిప్యాడ్ నిర్మాణం వెనుక :

[illegible]

### ప్రజల సొమ్ముతో జగన్ సోకులు

[illegible]

### అన్నీ సొంత నిర్ణయాలే

[illegible]

### ప్రజాధనం దుర్వినియోగం :

[illegible]

- సాయి కళ్యాణ్,
అమరావతి

| జల్సాలు | ఖర్చు |
|---|---|
| సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు, తొలగించేందుకు | రూ.3,000కోట్లు |
| సర్వే రాళ్ల మీద జగన్ ఫోటోలు అచ్చు వేయడానికి ఖర్చు | రూ.700 కోట్లు |
| రుషికొండపై విలాసవంతమైన భవన నిర్మాణం | రూ.600కోట్లు |
| ఐదేళ్లలో సాక్షి దినపత్రికకు ప్రకటనల చాటున దోచిపెట్టింది | రూ.500కోట్లు |
| పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు | రూ.13కోట్లు |
| తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ నిర్మించిన కంచె కోసం | రూ.15.25కోట్లు |
| హెలిప్యాడ్ నిర్మాణం | రూ. 8.6 కోట్లు |
| జగన్ జమానాలో [illegible] అయిన ఖర్చు | రూ.3.6కోట్లు |
| వ్యూహం సినిమా ద్వారా చంద్రబాబుపై నిందల దుమ్ము కొట్టడానికి | రూ.2.10 కోట్లు |
| మద్యం షాపుల్లో ఎలుకలను పట్టడానికి అయిన ఖర్చు | రూ.1.36 కోట్లు |
| ఫ్యామిలీతో జగన్ పర్సనల్ టూర్ ఖర్చు | రూ.22.52 లక్షలు |
| ప్యాలెస్ లో ఆధ్యాత్మిక పనుల ఖర్చు | రూ.22.50లక్షలు |
| సజ్జల ఇంట్లో టీ కప్పులు కొనేందుకు అయిన ఖర్చు | రూ. 1.50 లక్షలు |
| సజ్జల ఇంట్లో ఫర్నీచర్ కొనేందుకు ఖర్చు | రూ. 3 లక్షలు |
| మొత్తం | రూ.4,844.41 |

జోన్ - 1 (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అరకు)

చైతన్యరథం

## ప్రజా సమస్యలు తీర్చడానికే ప్రజాదర్బార్

- రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష వెల్లడి



[illegible]

## అందుబాటులోకి 100 పడకల క్యాన్సర్ ఆసుపత్రి



[illegible]

## కాఫీ రైతులకు అండగా ఉంటాం : కిడారి శ్రావణ్ కుమార్



[illegible]

## త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం : రాంప్రసాద్ రెడ్డి

[illegible]

# అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు : అశోక్



[illegible]

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం : కందుల



[illegible]

# నూతన ఆర్టీసీ సర్వీసులను ప్రారంభించిన మంత్రి



[illegible]

# పారిశుధ్య కార్మికులకు రుణాలు మంజూరు చేయాలి



[illegible]

జోన్ - 3
(మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)
చైతన్యరథం

## కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కట్టుబడి ఉంది



## నరసరావుపేటలో తెలుగుదేశంపార్టీ కార్యాలయ స్థల పరిశీలన



## క్రీడలతో మానసిక ఉల్లాసం : శ్రీరాం రాజగోపాల్

- విద్యతో పాటు తమకు నచ్చిన క్రీడల్లో ప్రతిభ చూపాలి



## శానిటేషన్ విషయంలో మున్సిపల్ అధికారుల తీరు ఆక్షేపణీయం

- ఖాళీ స్థలాల విషయంలో నిర్లక్ష్యం తగదు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి, జీవీ ఆంజనేయులు



## సీఎంకు ఎం.ఎస్ బేగ్ కృతజ్ఞతలు



## 22న పట్టభద్రుల ఆత్మీయ సమావేశం







# గుండ్లకమ్మ తీరంలో రిసార్ట్

- జలాశయానికి పర్యాటక శోభ
- పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ స్పష్టీకరణ
- ఘనంగా భూమిపూజ

[illegible]

# 32 వేల ఎకరాలు అన్యాక్రాంతం


- కారణాలు ఆరా తీయండి
- మరింత మెరుగ్గా పని చేయండి
- అధికారులకు వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఆదేశం
- జిల్లాల వారీగా వక్ఫ్ స్థలాలను గుర్తించండి
- ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్



[illegible]

# పేదల బియ్యం.. మాఫియాకు మృష్టాన్నం

- సర్కారు సొమ్ముతో జగన్‌రెడ్డి పటాలం సోకు
- వైసీపీ హయాంలో అక్రమార్కుల ఆగడాలు
- టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి విమర్శ



[illegible]




## టీడీపీలో చేరిన ముత్తుకూరు వైసీపీ నేతలు

- ఆహ్వానించిన సర్వేపల్లి ఎమ్మెల్యే

[illegible]

## అమాయకులపై కేసులను తొలగించండి

- ఎస్పీని కోరిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



[illegible]



## సీఎం సాయం అందజేత

[illegible]

జోన్-5 నంద్యాల, కర్నూలు, హిందూపురం, అనంతపురం, కడప
చైతన్యరథం



## పెనుకొండలో నిర్విఘ్నంగా అన్న క్యాంటీన్



## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

◆ పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు స్పష్టీకరణ





# మడకశిర మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారంపై దృష్టి

◆ 13, 19 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు

## రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

◆ టీడీపీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్ గఫూర్ రెహమాన్ స్పష్టీకరణ



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు

# శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ధనుర్మాస పూజలు

# అభివృద్ధి లక్ష్యసాధనకు కృషి చేయాలి

◆ అధికారులకు కలెక్టర్ శ్రీధర్ ఆదేశం

◆ 26 నుండి జిల్లాలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పర్యటన



# జేపీసీకి జమిలి ఎన్నికల బిల్లు

◆ లోక్‌సభలో తీర్మానం ఆమోదం

[illegible]



[illegible]

ముగిసిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

[illegible]

## నేవీ బోటు ట్రయల్ రన్‌కు ఎవరు అనుమతి ఇచ్చారు?

◆ నేవీ అధికారులను వివరణ కోరిన ముంబై పోలీసులు




[illegible]

స్పీడ్ బోట్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం?

[illegible]





## సీఎన్‌జీ ట్యాంకర్‌ను ఢీకొట్టిన ట్రక్కు ఎనిమిది మంది సజీవ దహనం

◆ జైపూర్‌లో పెట్రోల్ బంక్ వద్ద దుర్ఘటన

[illegible]

## మందిర్, మసీదు వివాదాలు తగవు

◆ ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భాగవత్ స్పష్టీకరణ



[illegible]

## హర్యానా మాజీ సీఎం ఓంప్రకాష్ చౌతాలా కన్నుమూత



[illegible]

ప్రముఖుల సంతాపం

[illegible]